17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | పేజీలు 16

హాయ్ ఎంపీ.. అంటే మొదట అనంతపురం ప్రజలకు గుర్తొచ్చేది సామాన్య ఉద్యోగి. ఆయన అనంత ప్రజలకు, రైతులకు ఉద్యోగిగా పరిచయం. ఉద్యోగిగా విధి నిర్వహణలో ఏం సాధించాడో తెలియదు కానీ అప్పట్లోనే అవినీతి ఆరోపణలు మూట కట్టుకున్నాడు. ఏది ఏం జరిగిందో తెలియదు గానీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క ఛాన్స్ పిలుపులో భాగంగా స్థానికేతరుడు కానీ మన ఉద్యోగి పార్లమెంట్ సభ్యుడిగా, ఎంపీగా ఎదిగిపోయాడు. జనం ఆయన ఎంపీ కావడంతో ఏదో ఊహించారు ఎంతెంతో ఆశించారు. అయితే వారి ఆశలు అడియాసలయ్యాయని సొంత పార్టీ వారే విమర్శించడం మొదలుపెట్టారు.

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్



## ఊ అంటావా ఎంపీ..

# ఊ..హూ..అంటావా!!?

కేంద్రం నుండి నీవు తెచ్చిన ఆ నిధులు ఎక్కడయ్యా!?

- అభివృద్ధిపై ఎమ్మెల్యే అనంత బహిర్గతం... మరి ఎంపీ?
- తెదేపా అభ్యర్థిగా అమిలినేని ప్రకటనతో ప్రశ్నార్థకంగా ఎమ్మెల్యేగా గెలుపు
- నమ్ముకున్న వారికి న్యాయం చేయలేదని విమర్శలు
- నేటికీ దూరంగానే మంత్రి అభిమాన, అనుచర వర్గం

03 పేజీలో

**మీరు చేసిన అభివృద్ధి ఏందయ్యా?**

అంతన్నాడు ఇంతన్నాడు ... ప్రజలు ఓటేసి గెలిపించాక వారినే మరిచాడు. అసలు ఆయన ఏం అభివృద్ధి చేశాడని చెప్పడానికి ఒక మీడియా సమావేశం కూడా లేదు. అది కూడా ఒకే ఒక్కసారి కేంద్రం నిధులతో స్మశానవాటికలకు రూ. 24 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు మీడియా సమక్షంలో ప్రకటించాడు. అవి ఎక్కడ పెట్టాడు ఏయే దానికి ఎంతెంత పెట్టాడు అన్నది మాత్రం మళ్లీ తిరిగి తెలియజేయలేదు. సొమ్మంతా తన వ్యక్తిగత ఖాతాలోకి వెళ్లి పోయిందనే విమర్శలు వినిపించాయి. అదే మొదలు అదే ఆఖరి



## ప్రజా సేవే లక్ష్యం..

కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

ఈనెల 29 నుంచి కళ్యాణదుర్గంలోనే ఉంటా

పరోక్ష సేవ కార్యక్రమాలతో ప్రజలలో నిత్యం ఉన్నాను

### ప్రత్యక్ష రాజకీయాలతో సేవ చేసేందుకు అవకాశం కల్పించారు

చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు

03 పేజీలో





## పేద ప్రజలకు తీవ్ర అన్యాయం

దేశంలో బడా పారిశ్రామిక వేత్తలకే ప్రధాని మోడీ పెద్ద పీట

ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే



ప్రత్యేక హోదా తీసుకురావడంలో వైసిపి, టిడిపి పార్టీలు వైఫల్యం

ఏపీసిసీ అధ్యక్షురాలు వై.యస్.షర్మిలా రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** దేశ ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం బడా బాబులకు పెద్దపీట వేసి, పేద ప్రజలకు అన్యాయం చేసిందని, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే విమర్శించారు. సోమవారం అనంతపూర్ నగరంలోని జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే తోపాటు ఏపీ సిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, మాజీ మంత్రులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, సాకే శైలజ నాథ్, కాంగ్రెస్ పార్టీ నేతలు పల్లం రాజు, కనుమూరి

మిగతా 2లో



## నిర్లక్ష్యంలో శ్రీరామిరెడ్డి నీటి వ్యవస్థ

- అధికారుల అలసత్వం
- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇక్కట్లు
- కనీస మరమ్మతులకు నోచుకోని వైనం

**అనంతపురం కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అనంతపురం జిల్లాలో తాగునీటికి ప్రధాన వనరుగా ఉన్న పథకం శ్రీరామి రెడ్డి తాగు నీటి పథకం జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆనాటి దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ఈ నీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో పెద్ద ప్రాజెక్టును నిర్మించారు. ఈ తాగు నీటి అంశానికి సంబంధించి పూర్తి బాధ్యతలు జిల్లా పరిషత్ వ్యవహరిస్తుంది. వీటికి సంబంధించిన టెండర్లు ఇతర కార్యకలాపాలు పర్యవేక్షణ బిల్లులు వారి ఆధీనంలోనే కొనసాగుతాయి. ఈ పథకా నికి సంబంధించి వేసవికాలం వస్తే ఫిల్టర్ బెడ్స్ మార్చాల్సిన పరిస్థితి ఉంది. వీటికి సంబంధించి అనేకమంది ప్రజా ప్రతినిధులు వాటిని మార్చమని జడ్పీ కేంద్రంగా జరిగిన సమీక్ష సమావేశంలో అనేకసార్లు ఫిర్యాదు చేశారు వాటికి సంబంధించి నివేదికలు కూడా సమర్పించారు. వీటి పనులను కొనసాగించడం లేదంటూ సంబంధిత ఎస్ ఈ,ఈఈలను మార్చాలని ఫిర్యాదు చేశారు. వారికి సంబంధించి సరెండర్ చేయమని జడ్పీ సమీక్షా సమావేశంలో తీర్మానం చేసినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి లో నివేదికలను తీర్మానాన్ని జడ్పీ సీఈఓకు పంపించగా ఆమె కేవలం నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తోందే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకుండా మరుగున పడేస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. చివరికి వారు

మిగతా 3లో

## చంద్రబాబును కలిసిన బి.కె పార్థసారథి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా తెలుగు దేశం అధ్యక్షుడు బి కే పార్థసారథి సోమవారం ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పెనుగొండ అభ్యర్థిగా సవితమ్మను నిర్ణయించడంపై ఆయన అనుచరులు అభిమానులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిన



నేపథ్యంలో చంద్రబాబును కలవడం ప్రత్యేకతను సంతరించుకుంది. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీ పరిస్థితిపై ఆయన పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. దీనిపై సుదీర్ఘంగా చర్చ సాగినట్లు సమాచారం.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

### గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన మాజీ ఎంపీపీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రాయల్ చెరువు జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అయ్యవారిపల్లికి పల్లికి చెందిన వికలాంగుడైన చంద్రశేఖర్ అతిగా మద్యం సేవించి స్వగ్రామానికి వెళ్తూ నాగసముద్రం గ్రామానికి చెందిన ఓంకార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తాడిపత్రి పని నిమిత్తం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా చంద్రశేఖర్ అతిగా మద్యం సేవిస్తూ రాంగ్ డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ రంగయ్య సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 లో తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులకు త్వరగా ఇంకా తమ దృష్టికి రాలేదని వారు తెలిపారు. మాజీ ఎంపీపీ రంగయ్య దగ్గరుండి గాయపడిన వారిని తరలించడం జరిగింది.

## ఒకరి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి 3 సంవత్సరాల జైలు శిక్ష, చెరో రూ. 10 వేలు జరిమానా

### ఈమేరకు పీ ఏ ఎస్ జే కోర్టు ఇదివరకే ఇచ్చిన శిక్షను ఈరోజు ఖరారు చేసిన జిల్లా జడ్జి

### దర్యాప్తు అధికారి, పి.పి మరియు కోర్టు కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలం పెనకచెర్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణారెడ్డి, కొత్తపల్లి చలమావతిలకు 3 సంవత్సరాల జైలు శిక్ష, చెరో రూ. 10 వేలు జరిమానా విధిస్తూ ఇదివరకే అనంతపురం పీ ఏ ఎస్ జే కోర్టు జడ్జి వెలువరించిన తీర్పును జిల్లా జడ్జి శ్రీ జి. శ్రీనివాస్ గారు ఈరోజు ఖరారు చేశారు. వివరాలు... పెనకచెర్ల గ్రామానికి చెందిన పి.ఉమాదేవి, ఈమె భర్త రవిశంకర్ లు కొత్తపల్లి కృష్ణారెడ్డి, మరి కొందరితో మాట్లాడి తమకు ఉన్న ఇంటిని రూ.2.70 లక్షలుకు రిజిష్టర్ ఆయకం చేయించారు. ఈ విషయంలో రవి శంకరును ఇల్లును విడిపించుకోమని కొత్తపల్లి కృష్ణారెడ్డితో పాటు మిగితా ఈ కేసులోని నిందితులు రవిశంకర్ పై బలవంతం చేశారు. దీంతో రవిశంకర్ పురుగుల మందు తాగి చనిపోయారు. దీనిపై 22-12-2015 తేదీన గార్లదిన్నె పోలీసు స్టేషన్లో క్రైం నంబర్ 134/2015 కేసు నమోదు చేశారు. ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పీ ఏ ఎస్ జే కోర్టు జడ్జి ఇదివరకే ఇద్దరికి 3 సంవత్సరాల జైలు శిక్ష, చెరో రూ. 10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. దీనిపై జిల్లా కోర్టుకు అప్పీలుకు వెళ్లగా... సమగ్రంగా విచారించిన జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ అనంతపురం కోర్టు జడ్జి చెప్పిన తీర్పునే సోమవారం ఖరారు చేశారు. పి.పి ఆర్ హరినాథ్ రెడ్డి, తదితరులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

## మహిళా టీచర్ల ఆటోకు ప్రమాదం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని ఉండబండ గ్రామ సమీపంలో ఉరవకొండ నుంచి టీచర్లను ఎక్కించుకొని వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ముందరన్న బంపర్ రాడ్ కట్ అవ్వడంతో ప్రమాదం జరిగిందని, అటుగా వెళుతున్న కొంతమంది వ్యవసాయ కూలీదారులు ఆటోలో ఉన్న ఏడుగురు టీచర్లో కొందరికి గాయాలు కావడంతో సమీపంలో ఉన్న ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపూరంకు తరలించారు.

## మెట్టుకు ఇదేం పని - కాలవ ప్రశ్న

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం అతని ఇంటివద్ద మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించడాన్ని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తప్పుపట్టారు. ఏ హోదాతో మెట్టు ఆర్పీలను తన ఇంటికి పిలుపించుకుంటారని ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. రాయదుర్గం పట్టణంలో మెప్మా విభాగంలో సేవలందిస్తున్న ఆర్పీలను బలవంతంగా మెట్టు ఇంటికి పిలిపించుకున్నారని ఆరోపించారు. అతనికి పార్టీ పదవి తప్ప ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక హోదా లేదన్నారు. కేవలం అధికార పార్టీలో ఉన్నందువల్లే 'మెట్టు'కు అధికారులు జీ హుజూర్ అంటున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అధికార దుర్వినియోగమే అవుతుందన్నారు. దీనిపై తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామన్నారు. మెట్టు సమావేశపై సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కాలవ డిమాండ్ చేశారు.

## విడపనకల్లు వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో సమావేశం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో పెన్నాయా మాట్లాడుతూ పప్పుశనగ కొనుగోలు ఏపీ మార్కెట్ ద్వారా చేపడుతారని, క్వింటాలకు రూ.5440లతో కొనుగోలు చేస్తారని కాబట్టి రైతులను గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ మొదలుపెట్టాలని ఆదేశించారు. 0వడ్డీ పంట రుణాలు సంబంధించి ఖరీఫ్ మరియు రబీ సీజన్ నందు అర్హత ఉన్న రైతులకు సున్నా వడ్డీ కింద ప్రభుత్వం క్రాప్ లోన్ ఉన్న బ్యాంకుల నందు నగదు జమ చేస్తారని అర్హత ఉన్న జాబితా ఆర్బికే కేంద్రాల్లో ప్రదర్శించాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అలాగే పీఎం కిసాన్ ఎన్పిసిఐ మరియు ఈ కేవైసీ చేయించుకోవాలని రైతులను కోరడమైనది.

## పల్స్ పోలియో సమర్థవంతంగా నిర్వహించండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్‌ను పల్స్ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని , రానున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వేయించడం తమ వంతు బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 2, 4, 5న జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పట్ల వైద్య ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ వెంకటేష్ నాయక్ సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు విధులు బాధ్యతగా నిర్వర్తించాలని అవగాహన కల్పించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో నలుగురు సభ్యులతో కూడిన వైద్య ఆరోగ్య సిబ్బంది చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. మార్చి 3వ తేదీన ప్రతి కేంద్రంలో చుక్కల మందు కార్యక్రమాన్ని నిర్వహించాలని, 4, 5వ తేదీలలో ఇంటింటా తిరిగి పిల్లలను గుర్తించి చుక్కలు వేయాలన్నారు.వంద శాతం పిల్లలకు చుక్కల మందు వేయాలని , ఒక రోజు ముందు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో రహిత సమాజం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రదర్శన చేపట్టాలని, దండోరా వేయించాలని ఆరోగ్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సి హెచ్ ఓ లు భవాని భారతి, హిమబిందు, నాగ సురేఖ, రూప, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, అనూష, లలిత, సలీమా, సి ఓ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కదేవతల ఊరేగింపు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కమల పాడు రోడ్డులో ఉన్న అక్కదేవతల ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒక వాహనంపై అక్కదేవత విగ్రహాలను ఊరేగింపుగా గ్రామసభ నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తలపై కలశాలు పెట్టుకుని పురవీధులు ఉండ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు ఆలపించారు.

## నేడు పోలీస్ స్టేషన్లో వాహనాలు వేలం

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో సారా కేసులలో ఉన్న వాహనాలను మంగళవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. గత నెలలుగా వివిధ కేసులో వాహనాలు దొరికాయని వాటిని డీఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆసక్తి కలవారు పాల్గొనాలని నాగార్జున రెడ్డి తెలిపారు.

## పాదయాత్రతో శ్రీశైలం వెళ్ళిన శివ స్వాములు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని 41వ రోజు శివమాల ధరించి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమం నిర్వహించారు. యాడికి లో ఉన్న శివ స్వాములు సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్రతో బయలుదేరి ఓం నమశ్శివాయ అంటూ బయలుదేరారు. వందమంది శివ స్వాములు శ్రీశైలం పాదయాత్రకు కదిలి వెళ్లారు.

## యువకుడి అదృశ్యంపై కేసు నమోదు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రాల్చేరు గ్రామంలో నివాసం ఉంటున్న హాజీ భాష (22) అనే యువకుడు ఈనెల 15 నుంచి కనిపించడం లేదని తండ్రి సోమవారం యాడికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మదనపల్లిలో బీటెక్ చదువుతూ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం సబ్జెక్టులు పెండింగ్ ఉన్నాయని తల్లిదండ్రులు మందలించడంతో అప్పటినుంచి కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పేద ప్రజలకు తీవ్ర అన్యాయం

మొదటి పేజీ తరువాయి

బాపి రాజు, సిపి ఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు విచ్చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐ సీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక డిక్టేటర్ అని విమర్శించారు.ఈ దేశాన్ని నాశనం చేశారని, బడా బాబులకు, బడా పారిశ్రామికవేత్తలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ నేతలను విమర్శిస్తుంటారని కాంగ్రెస్ పార్టీ కి 120 ఏళ్ల చరిత్ర ఉందని బడుగు బలహీనవర్గాలకు, పేద వర్గాలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో పాఠశాలలు బి రోడ్లు వేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను బలవంతంగా బిజెపి పార్టీలోకి చేర్చుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే శక్తి మోడీకి లేదన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తులు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీలో అన్నారు. అలాంటి నేతలను కూడా ప్రధాని మోదీ విమర్శిస్తున్నారన్నారు. ఏ ఐ సీ సీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ పార్టీ లు బిజెపికి బానిసల్లాగా మారారు అన్నారు. చంద్రబాబు నాయుడు 2014లో ప్రత్యేక హోదా హ తీసుకొస్తా అని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రత్యేక హోదా వద్దని ప్రత్యేక ప్యాకేజీ ఇస్తే చాలని చెప్పిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి మూకుమ్మడిగా ఎంపీలు రాజీనామా చేయండి బిజెపి పార్టీ మెడలు వంచైనా ప్రత్యేక హోదా తీసుకొస్తా అని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల్లో టిడిపి వైసిపి పార్టీలు ఆంధ్రప్రదేశ్కు చేసింది ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు పలు కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

**కనేకల్, మేజర్ న్యూస్ :**

కనేకల్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు అక్రమ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఈ నెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కనేకల్ సెబ్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. కనేకల్ సెబ్ స్టేషన్ నందు పట్టు బడిన ద్విచక్ర వాహనాలను 28వ తేదిన మధ్యాహ్నం 3గంటలకు కణేకల్ సెబ్ స్టేషన్ నందు బహిరంగ వేలం ఉంటుందని, ఆసక్తి కల వారు ఆధార్ జిరాక్స్ మరియు ముందస్తు రుసుము 3వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సిందిగా తెలిపారు.



## నిర్ణీత గడువులోగా స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపండి

### జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 134 పిటీషన్లు

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల నుండి జూమ్ ద్వారా మొత్తం పిటీషన్లు 134 స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయం స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ అధినేత కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఎస్సార్ కన్స్ట్రక్షన్ అనే కంపెనీని ఏర్పాటు చేసి అనేక రోడ్లు వంతెనలు నీటి వసతుల కల్పనకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన తనకు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నియమించడం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్నేళ్లుగా పరోక్షంగా సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలలో నిత్యం ఉన్నానని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ కల్పించిన అవకాశంతో ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం దక్కిందన్నారు. ఈనెల 29వ తేదీ నుంచి కళ్యాణదుర్గంలోనే ఉంటూ ప్రతి గడపకు ప్రతి గ్రామానికి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆరు నెలల్లోనే ప్రతి గడపకు సందర్శించి వారి సమస్యల పరిష్కార లక్ష్యమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు లభించిన అవకాశం ప్రజల సేవకు ఒక ప్రధాన అంశమని కొనియాడారు. కళ్యాణదుర్గంలో ఉన్న పార్టీ సీనియర్లతో కలిసి తనకు మద్దతుగా నిలవాలని కోరుతానన్నారు. పార్టీ నిర్దేశించిన మేరకు వారికి మద్దతు అందించమని వేడుకుంటానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని సేవ చేసేందుకు అవకాశం దక్కిందని తెలిపారు. తాను పరోక్షంగా ఇతరులకు సేవ చేశానని ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలతో ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం వచ్చిందని అన్నారు.

# ఉరవకొండలో రోడ్డు ప్రమాదం...

**• బొలెరో వాహనం బోల్తా • టైరు పంచరై చోటు చేసుకున్న ప్రమాదం • 26మందికి తీవ్ర గాయాలు, 6 మంది పరిస్థితి విషమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నుంచి గుంటకల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పట్టణ శివారులో సోమవారం ఉదయాన్నే బొలెరో వాహనం బోల్తా పడి 26 మందికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. అందులో 6మంది కూలీల పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు, తోటి ప్రయాణికుల సమాచారం మేరకు వివరాలు. నియోజకవర్గంలోని వజ్రకరూర్ మండల కేంద్రం నుంచి విడపనకల్లు మండలం పాల్తూరుకు బొలెరో వాహనంలో 50 మందికి పైగా మహిళా కూలీలు మిరప కోత పనులకు వెళ్తున్నారు. అక్కడి నుంచి ఉరవకొండ శివారు కు చేరుకున్న బొలెరో వాహనం టైరు పంచరై ఒక్కసారిగా బోల్తా పడి ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఇందులో ప్రయాణిస్తున్న కూలీలు చెల్లాచెదురుగా పడిపోవడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో 26 మందికి తీవ్రమైన గాయాలు కాగా 6మంది మహిళా కూలీల పరిస్థితి విషమంగా ఉంది. తీవ్ర గాయాలైన క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో తీవ్ర గాయాలైన ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. గాయపడిన మిగతా కూలీలు ఉరవకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న క్షతగాత్రుల బంధువులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రోదించారు. ఉరవకొండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను సమీక్షించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్లెల పరిశుభ్రతకు టిడిపి పెద్దపీట...

## ఐదేళ్లుగా జగన్‌ది ఉత్తమాట - కాలవ శ్రీనివాసులు

**డి హిరేహల్, మేజ్ న్యూస్ :** పట్టణ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా గ్రామాలను తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చేశామని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ



శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా డి హిరేహల్ మండల కేంద్రంలో టిడిపి హయాంలో నిర్మించిన భూగర్భ డ్రైనేజి వ్యవస్థపై సోమవారం ఆయన 46వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. మండల కేంద్రంలో బిసి, ఎస్సి కాలనీల్లో సుమారు 26 కిలోమీటర్ల మేర ఈ భూగర్భ డ్రైనేజి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అందులో 16 కిలో మీటర్లు రూ.2 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజి వ్యవస్థను నిర్మించామన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా మిగిలిన 10 కిలో మీటర్ల డ్రైనేజిని వైసిపి ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని కాలవ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గ్రామాల్లో కనీస సౌకర్యాలు, ప్రజా అవసరాలను తీర్చటంలో పూర్తిగా విఫలం చెందాడన్నారు. ఇలాంటి భూగర్భ డ్రైనేజిని నిర్మించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు దోమలు వ్యాప్తి చెందవన్నారు.అప్పటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. దాదాపు 18 విభాగాల్లో నిధులను అనుసంధానం చేస్తూ వేల కిలోమీటర్లు సీ.సీ రోడ్లు నిర్మించామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి రాయదుర్గంలో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజానీకానికి కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ఊ అంటావా ఎంపీ.. ఊహూ అంటావా!!?

మొదటి పేజీ తరువాయి

ఆఖరి కోవిడ్ టైంలో ఆక్సిజన్ సిలిండర్ల ఏర్పాటు అని చెప్పాడు. దేనికి ఎంత ఖర్చు పెట్టాడు అన్నది కూడా స్పష్టత లేదు. మరీ ముఖ్యంగా సింగనమల నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాడని పదేపదే ఆరోపణలు సొంత పార్టీ నుండి మూట కట్టుకున్నాడు. మరి అక్కడ ఏం పెట్టాడు ఎంత ఖర్చు పెట్టాడు ఏమి అభివృద్ధి చేశాడు అన్నది మాత్రం స్పష్టత లేదు. ఆ జిల్లా కలెక్టర్ ఉన్న సమయంలో మాత్రం లెక్కలేనన్ని ఎన్వోసీలు తెప్పించుకొని భారీగా తన ఆస్తులను పెంచుకున్నాడన్న ఆరోపణలు మాత్రం వినిపించాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఎంపీ మీరు చేసిన అభివృద్ధి ఏందయ్యా అని జనం ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాడు.

**ఎమ్మెల్యే అనంత రూ.1,300 కోట్లు అంట.. మరి ఎంపీ?**

ఎక్కడ ఏ కార్యక్రమానికి వెళ్లినా నగరంలో ఏ చిన్నపాటి శంకుస్థాపన జరిగినా అర్బన్ ఎమ్మెల్యే అనంత నోటి నుండి వచ్చే ఒకే మాట నేను అక్షరాలా రూ ,1300 కోట్లతో అభివృద్ధిపనులు చేశాను.. నన్ను మళ్ళీ ఆశీర్వదించండి అంటూ కోరుకుంటున్నాడు. మరి ఇదే విషయంపై ఆ ఎంపీ నీ జనం ప్రశ్నిస్తున్నారు.. అయ్యా మీరు కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారు.. వాటిని ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారో మీడియా మూలకంగా ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నిస్తున్నారు?

**ఊ అంటావా ఎంపీ.. మరి ఏమంటావు?**

గార్లదిన్నె మండలం జమ్మలదిన్నె చెరువు సమీపంలో మీరు కొన్నాననీ చెబుతున్న 4.5 ఎకరాలకు ఆనుకొని ఉన్న చెరువు స్థలాన్ని కొంతమేర ఆక్రమించింది నిజం కాదా? జిల్లా కలెక్టర్ ని అడ్డంగా వాడుకుని మీ ఇంటికి తిప్పుకోవడమే కాకుండా సొంత ఆస్తులు పెంచుకునేందుకు అడ్డదిడ్డంగా ఎన్వోసీలు తెచ్చుకునేందుకు కింది స్థాయి ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చింది వాస్తవం కాదా? ఆడిట్ లేని బడ్జెట్ తో నీవు చేసిన పార్లమెంట్ అభివృద్ధి ఏంటి? సింగనమల నియోజకవర్గంలో ఆక్సిజన్ యూనిట్ అంటూ నీవు ఖర్చు చేసిన నిధులు ఎంత? ప్రస్తుతం ఆ ఆక్సిజన్ ప్లాంట్ పరిస్థితి ఏంటి? స్మశాన వాటికలు అభివృద్ధి అంటూ, వాటికి కాంపౌండ్ వాల్ నిర్మాణం అంటూ ఎంత నిధులు ఖర్చుపెట్టారు.. ఏయే గ్రామాల్లో ఖర్చు పెట్టారు.. ఎక్కడెక్కడ ఖర్చు పెట్టావు అందులో తమరు నిజంగా వెనుకేసుకోలేదా? నిన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ఏం చేశావో తెలియదు గానీ.. నిన్ను మాత్రమే నమ్ముకున్న ఆ మహిళా కార్యకర్తకు మాత్రం విలువైన నాలుగు చక్రాల వాహనం తీయించింది నిజం కాదా? ఇలా చెప్పుకుంటూ పోతే అయ్యా ఎంపీ ఏనాడైనా మీడియా సమావేశం పెట్టి నేను ఈ అభివృద్ధి చేశాను నాకే ప్రజలు ఓటు వేస్తారు అని కనీసం ధీమా వ్యక్తం చేసావా..? మీడియాకు దూరంగా ఉంటూ నేను అభివృద్ధి చేశానని నీ భుజాలు నువ్వే తడుముకుంటే ఎట్లా? ఇదేనా స్థానికేతరుడివైన ప్రజలు నీకు ఇచ్చిన ఒక్క ఛాన్స్ సద్వినియోగం అంటే... అంటూ ఆ ఎంపీని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం నిలదీస్తున్నారని మేజర్ న్యూస్‌కు సమాచారం.

# నిర్లక్ష్యంలో శ్రీరామిరెడ్డి నీటి వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

తమ కాంట్రాక్టులనే రద్దు చేసుకొని వెనక్కు వెళ్లిపోయే పరిస్థితి నెలకొంది. దీనివల్ల ప్రధాన సమస్య ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో ఆటో ప్రజాప్రతినిధులకు ఇటు ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. అయితే దీనంతటికీ కారణం ఎవరంటే ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కనీస పర్యవేక్షణ లేకపోవడంతో తీవ్ర స్థాయిలో గ్రామాలలో తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పనిచేయని అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది.

### కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు



తమ మండల పరిధిలో రోడ్ల నిర్మాణానికి సంబంధించి సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనేకసార్లు అర్జీలను అందించిన కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదు. తాము కోరిన ప్రతిసారి అధికారులు ఒకరిపై ఒకరు వేసుకుంటూ ఏళ్ల తరబడి దాట వేస్తున్నారు తప్ప తమకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన తమకు ఇంత అన్యాయం చేస్తుంటే ప్రజలలో ఏ ముఖం పెట్టుకుని వెళ్ళాలో అర్థం కాకుండా పరిస్థితి నెలకొంది. ఇది ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లేందుకు తీవ్ర అవస్థలు తప్పవు.

**- రాధాబాయిజి,** కదిరి జడ్పిటిసి

### అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర అవస్థలు



అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. శ్రీరామిరెడ్డి తాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి ఫిల్టర్ బెడ్స్ మార్చమని అనేకసార్లు అధికారులను కోరిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నీరు ఫిల్టర్ కాకుండా యధా స్థితిగా వస్తున్నాయి దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. శ్రీరామ్ రెడ్డి ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు సకాలంలో జీతాలు అందక నిరంతరం నిరసనలతో కాలం గడుపుతున్నారు. వారికి చెల్లించాల్సిన జీతాలకు సంబంధించి నిధులు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వారికి సకాలంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల ఉన్నతాధికారులకు పెద్ద నష్టం కాకపోయినా గ్రామాల్లోని ప్రజలు ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి నెలకొంది. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి.

**నాగరాజు,** జడ్పిటిసి కంబదూరు

**ఉన్నతాధికారికి ఇంగ్లీష్ తప్ప మరే భాష రాదు..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు అధిక సంఖ్యలో తెలుగు తప్ప వేరే భాష మాట్లాడని వారు ఉన్నారు. ప్రభుత్వం ఇక్కడికి నియమించిన అధికారి జడ్పీ సీఈఓ కు ఇంగ్లీషు తప్ప మరే భాష రాని పరిస్థితి ఉంది. జిల్లా కేంద్రంలోని జడ్పీ కి చేరుకున్న జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచ్లు వారు తమ బాధను చెప్పుకున్న దానిని విని అర్థం చేసుకోలేని పరిస్థితి జడ్పీ సీఈఓది అని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమె ఏమి సమాధానం చెబుతుందో అర్థం కాని పరిస్థితిలో వారు తీవ్ర నిరాశతో వెను తిరగాల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో డీఎల్డీవోలుగా పనిచేస్తున్న వారికి సీఈఓలను నియమించారు కానీ అనంతపురం జిల్లాలో ఐఏఎస్ కేడర్ వారిని జిల్లా ఉన్నతాధికారులుగా నియమించు కోవడంతో ఇక్కడి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఇలాంటి వారి వల్ల పెద్ద ఎత్తున ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు ప్రజాప్రతినిధులు గమనించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# డబుల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయల్ చెరువు నుంచి డోన్ వరకు డబుల్ రోడ్డు కోసం సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 950 కోట్లతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. రాయల్ చెరువు నుంచి నేరుగా డోన్ చేరుకోవచ్చని ఈ రోడ్డు వల్ల చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. లక్ష్మంపల్లి గ్రామంలో రైతులు ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి సన్మానించారు. రైతు భరోసా సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. సచివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి రిబ్బన్ కట్ చేశారు. ఇలా సచివాలయాలు రైతు భరోసా సెంటర్లో ఉండడంవల్ల ఈ గ్రామాల్లోని రైతులు యాడికి వచ్చే అవస్థలు పడవలసిన అవసరం లేదని ప్రజలకు అందుబాటులో అన్ని సేవలు జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని పెద్దారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, బాలా రమేష్ బాబు, బొంబాయి రమేష్ నాయుడు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, శివారెడ్డి గౌడ్, సర్పంచ్ నాగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ మిస్ అయినవి**

అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, తాడిపత్రి మునిసిపల్ డోర్ నం: 15/775-6, ఇంటిలో నివసించు మట్టం బీబీ, w/o ముస్తాఫా అను నేను 2024 సంవత్సరం feb 11వ తారీకు రోజున ఇంటి నుంచి జిరాక్స్ షాప్ వెల్లు దారిలో నా ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్ మిస్ అయినది డాక్యుమెంట్ నంబర్ వరుసగా 7049/2007,7048/2007, 7047/2007 2757/2007, 153/2006, మరియు 1522/1981 ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింది నంబర్ కి తెలుప వలసినదిగా మనవి. **ఫోన్ నంబర్ :8977167639**

# తెదేపా కార్యాలయం ప్రారంభం

**-పార్థుడి సైన్యం గైర్హాజరు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా వున్న మల్లాపల్లి మహమ్మద్ బిల్డింగ్ లో తెదేపాకార్యాలయాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ తెదేపా అభ్యర్థిగా సవితమ్మను అధిష్టానం నియమించడంతో ఆమె భర్త అయిన వెంకటేశ్వరరావు కార్యాలయంలో పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి అయిన సవిత మ్మను అఖండ మేజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇద్దామని దీనికోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



కార్యకర్తలను అభివాదం చేస్తున్న వెంకటేశ్వరరావు

**పార్థుడి సైన్యం గైర్హాజరు :** తెదేపా నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి పార్థుడి సైన్యం గైర్హాజరు కావడం పట్టణంలో మరోసారి చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ నియోజకవర్గ సీటు కోసం మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, సవితమ్మలు పోటీ పడగా అధిష్టానం సవితమ్మ పేరును ప్రకటించడంతో పార్టీ కష్టసమయంలో ఉన్నప్పుడు జిల్లా వ్యాప్తంగా పార్టీని నడిపిన బడుగు, బలహీన వర్గాల ప్రతినిధి అయిన పార్తసారథికి టికెట్టు ఇవ్వకపోవడంతో భగ్గుమన్నారు. రెండు రోజులుగా పార్థసారథిపై అసెంబ్లీ ఎన్నికల బరిలో తప్పకుండా నిలవాలని ఒత్తిడి తీసుకురావడం జరిగింది. అధిష్టానం సవితమ్మకు టికెట్టు కేటాయించగానే నిమ్మల నివాసానికి వచ్చి ఆయనతో సంప్రదింపులు జరపడం కార్యకర్తల సమావేశంలో తాను సవితమ్మ పేరును సిఫారిసు చేశానని నిమ్మల తెలపడంతో వీరివురి కుట్ర కారణంగా పార్థుడికి టికెట్టు దక్కలేదన్న ఆవేశంతో మరింత రగిలిపోయి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి గైర్హాజరైనట్లుగా పలువురు అనుకుంటున్నారు. అయితే పార్థుడి సైన్యంలో పలువురు నాయకులు నిమ్మల కారణంగా ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బతిని పార్థుడి చెంతకు చేరడంతో వారు తిరిగి సవితమ్మకు మద్దతు తెలుపుతున్న నిమ్మలతో కలిసి కార్యక్రమంలో పాల్గోనడానికి మక్కువ చూపడం లేదన్న సమాచారం. దీంతో రాబోయే ఎన్నికల్లో సవితమ్మ విజయంపై దీని ప్రభావం కచ్చితంగా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఉత్తమ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, నిమ్మల శీరిశ్, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, బాలకృష్ణచైదరి, శ్రీధర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఎన్నికలలో నిలిచేది...గెలిచేది నేనే!!

**-ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్**

**-రాయలసీమ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తాం**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావం నుండి ఎన్ని కష్టాలు నష్టాలు ఎదు రైనా ఎటువంటి అర మరికలు లేకుండా ఒకే కుటుంబంలో పార్టీ అభివృద్ధికి అహ ర్నిశలు కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక ర్తలు, అభిమానులలో కొందరు ఆకతాయిలు, పార్టీ కష్ట సమయంలో పారిపోయిన వ్యక్తులు అపోహలు సృష్టిస్తూ అయోమ యానికి గురి చేయడానికి ప్రయత్ని స్తున్నారని, అటువంటి గాలి వార్తలను విశ్వసించగ వద్దని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున ధర్మవరం నియోజకవర్గ పరిధిలో నిలిచేది గెలిచేది నేనే అని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో నిర్వ హించిన వాల్మీకి బోయ ఆత్మీయ సమావేశంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విశ్వా సానికి, ధైర్యానికి మారుపేరుగా నిలిచిన వాల్మీకి బోయలను అన్ని రాజకీయ పార్టీ లు తమ పల్లకి మూసి బోయలుగా వినియోగించుకున్నారన్నారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ వాల్మీకి బోయల సంక్షేమానికి తెలు గుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. తమ అధికారంలోకి రాగానే పోయే వాల్మీకు లను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పిస్తా మన్నారు. తమ కుటుంబానికి బోయ కులస్తులకు విడదీ యలేని అనుబంధం ఉందన్నారు. భూస్వామ్య దురాగాతలకు ఎదురు నిలిచిన పరిటాల శ్రీరాములు హత్య చేసిన సమయంలో బోయ రామాంజనేయులు కూడా ప్రాణత్యాగం చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు తమ కుటుంబానికి అండగా నిలుస్తున్నా రని వచ్చే ఎన్నికలలో సైతం ప్రతి ఒక్కరు తమకు అండగా నిల వాలన్నారు. కొన్ని రోజులుగా ధర్మవరం నియోజకవర్గ పోటీ అంశంపై అపోహలు సృష్టిస్తున్నారని వాటిని విశ్వసించవలసిన అవసరం లేదన్నారు. ఇక్కడ పోటీ చేసేది పార్టీ జెండా ఎగరవే సేది నేనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కర ణం ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు మనోహర్, తుమ్మల నాయుడు, వినోద్, ఆనంద్, సూర్య శేఖర రాజు, రంగయ్య, రామ చంద్రారెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు బాలచంద్ర ,మద్దిలేటి, పోతులయ్య, రామ కృష్ణ, గుడ్లూరు శ్రీనివాసులు, చంద్రన్న కిష్టప్ప ఐటీడీపీ రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరిత రాజకీయాలు ఆగాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

**-జగన్‌పై ధ్వజమెత్తిన పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ విలేకరుల సమావేశాన్ని ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ వైసిపీ పాలన జగన్ కూట్రపూరిత రాజకీయాలపై మండి పడ్డారు. జగన్ ఓ నియంత అని, తన సొంత బాబాయ్‌నే హత్య చేయించిన ఘనత, సొంత అమ్మ, చెల్లీనే బయటకు నూకేసాడని, ఇక రాష్ట్రంలోని మహిళలను అతను ఎం గౌరవిస్తాడన్నారు. సీఎం తన సొంత ఇంటి సమీపంలోనే మహిళలపై దాడులు జరిగిన, మాన భంగాలు జరిగిన అవేమి కనపడలేదని, అధికారం లోకి వచ్చిన వెంటనే దశల వారీగా మద్యపాన నిషేధం చేసి మహిళలకు అండగా ఉంటామని ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చాక ద్రోహం చేశాడని మండిపడ్డారు. రాష్ట్రంలో జె బ్రాండ్ మద్యంను ఎరులై పారుతోందని, ఇక అతను మద్యం ఏపుడు నిషేధిస్తాడు, రాష్ట్రం లో ఎక్కడ అభివృద్ధి జరిగింది ఎం జరిగిందో ప్రపంచం అంతా చుస్థోంది. ఈ ఎన్నికలలో సైకీల్ మరియు గ్లాసు దెబ్బకి ఫ్యాను ఫీజులు ఎగిరిపోతాయని, ఈ ఎన్నికల్లో తెదేపా జనసేన కూటమి అఖండ మెజారిటీతో 175 స్థానాల్లో గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని పెనుకొండలో కూడా అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని తెలియచేసిన సవితమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కుమార్, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, పెనుకొండ మండలం కన్వీనర్ శ్రీరాములు, సోమందేపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, రొద్దం మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, పెనుకొండ జనసేన పార్టీ మండల కన్వీనర్ మహేష్, నియోజకవర్గం రొద్దం జనసేన మండల కన్వీనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణ

# పనులకు ప్రధాని శంకుస్థాపన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం రైల్వే స్టేషన్లో అత్యధిక ఆధునీకరణ పనుల కొరకు ఢిల్లీ నుండి ప్రధానమంత్రి మోడీ వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైల్వేటేషన్ ఆవరణములో ప్రత్యేక సమావేశాన్ని రైల్వేటేషన్ మేనేజర్ నరసింహనాయుడు తదితర అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సమావేశానికి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దలవాయి చలపతిరావు, జాతీయ అవార్డు పొందిన తోలుబొమ్మలాట కళాకారుడు చిదంబరావు, బిజెపి జిల్లా కార్యదర్శి గోట్లూరు చంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్లో రాష్ట్రవ్యాప్తంగా 72 రైల్వే స్టేషన్లకు 9.138 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందులో ధర్మవరం రైల్వే స్టేషన్ కు 8.64 కోట్లు కేటాయించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. ఈ నిధులతో ధర్మవరం రైల్వే స్టేషన్ మరింత నూతన శోభను సంతరించుకోవడంతోపాటు మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో కొన్ని రైల్వేటేషన్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం వలన అంతరాయం లేకుండా ప్రయాణాన్ని కూడా సాగించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా రోడ్లపై వాహనాల రాకపోకులకు అవాంతరాలు ఏర్పడవని స్థానిక ప్రజల సౌకర్యంతమైన మార్గంగా అండర్ బ్రిడ్జిలు నిలుస్తాయని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వందేమాతరం రైలును నడుపుతోందని తెలిపారు. తొలుత విద్యార్థుల చేత డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ చెల్లా నరసింహనాయుడు తో పాటు ఆర్పిఎఫ్సిఐ బోయ కుమార్ జిఆర్పి సిఐ నాగరాజు ఎస్సై గోపి కుమార్ వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం సిపిఐ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి చేపలను విడుదల చేసిన ఎమ్మెల్యే



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువులో 1.38 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వదిలారు. ఈ కార్యక్రమం మత్స్యశాఖ ఆధ్వర్యంలో పి ఎం ఎస్ వై పథకం ద్వారా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులో చేప పిల్లలను వదలడం వలన నాలుగైదు నెలల్లో అవి పెద్దవి కావడంతో పాటు చేప పిల్లల ఉత్పత్తి పెరిగి చెరువు సంఘం సభ్యులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. తదుపరి చెరువు సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ రెడ్డి,సహాయ మత్స్యశాఖ పర్యవేక్షకులు జ్యోతి, అసిస్టెంట్ హ్యాపీ బా, సొసైటీ అధ్యక్షులు రాజప్ప, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, సహాయకుడు బోయ శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు నాయకులు తొండ మాల రవి, బోయ నర్సింహులు, వడ్డే శ్రీనివాసులు, రంగుల నారాయణ, నారాయణస్వామి, బోయ రాజా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి .. నివాళులర్పించిన సవితమ్మ



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం చిన్నమంతురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎం.తిమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సవితమ్మ వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ జెండాకప్పి పూలమాల వేసి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, చిన్నమంతురు సర్పంచ్ అభ్యర్థి వాణి, చేరుకూరు తిప్పన్న, మాజీ సర్పంచ్ రామంజి, కల్లుకుంట హనుమంత, క్రిష్టప్ప, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు వెంకటేష్, సానిపల్లి మాజీ డీలర్ బోయ వెంకటేష్, ఎర్రిస్వామి, తిరుపాల్ నాయుడు, సతీష్, టిఎన్ఎస్ఎఫ్ హరీష్, నల్లూరు మాజీ సర్పంచి గోపాల్, మేకలపల్లి ఆది, ముద్దన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## డ్రైవర్ల సంఘం బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

### - వైకాపా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్: బానుడి భగభగలతో బాటసారుల గొంతెండున్న తరుణంలో మానవీయతతో సింహాగిరి 4 వీలర్ డ్రైవర్లు, ఓనర్ల సంఘం చలివేంద్రం ఏర్పాటు చేసి దాహార్తి తీరుస్తుండడం అభినందనీయం అని వైకాపా రాష్ట్ర కార్య దర్శి సీనియర్ న్యాయవాది గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో డ్రైవర్ల సంఘం ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని న్యాయవాది గోవర్ధన్ రెడ్డి ప్రారంభించి అభినందిం చారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూవాహనడ్రైవర్లు కేవలం వాహనా లు నడపడా నికే పరిమితం కాకుండా సేవా తత్పరతను అవలరుచుకొని బడుగులకు సేవలు అందిస్తు రావడంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు, నేత్ర పరీక్షా కేంద్రం ఏర్పాటు, పంద్రాగష్టు, రిపబ్లిక్ డే రోజున రోగులకు పళ్ళు, బ్రెడ్లు పంపిణి, అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు చేస్తు ప్రజల మదిని చూరగొంటుండడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంజీవే గౌడ మాట్లాడుతు తాము ఏర్పాటుకు పూనుకున్న చలివేంద్రం కు దాతలు సత్తిష్ ప్రతి నిత్యం శుద్ధ నీరు , నీటి నిల్వ నిమిత్తం నీటి డ్రమ్ములను న్యాయవాది గోవర్ధన్ రెడ్డి ప్రాత్ర హిస్తూ చేయుత అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చలివేంద్రం ఏర్పాటులో సంఘం సభ్యులు సైపుల్లా ,రమేష్ బాబు, చిత్తప్ప , సోము, ఈరప్ప, భాస్కర్ ,జబీబుల్లా, దాదు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఓపెన్ స్కూల్ కరాటేలో ప్రతిభ కనబరిచిన శ్రద్ధ స్కూల్ విద్యార్థులు..




మడకశిర మేజర్ న్యూస్ : ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతు వస్తున్న హిం దూపురం పట్టణంలో ఆదివారం నిర్వంచిన రెండవ ఇంట ర్ స్కూల్ కరాటే క్రీడా పోటీల్లో మడకశిర పట్టణం కు చెం దిన శ్రద్ధ ఇంటెలెక్చు వల్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రథిబకనబరిచి ట్రోపి ని అందుకున్నారని పాఠశాల చేర్మేన్ రాధాకృష్ణ తెలిపారు. కరాటే క్రీడా పోటీల్లో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు 9 స్వర్ణ,7 రజిత, 10 కాంస్య పథకాలను స్వంత చేసుకున్నారని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలను సాధించి పెట్టి పాఠశాల కీర్తి పథకాలను నలుదిశల వెద జెల్లింప చేసిన విజేత విద్యార్థులను పాఠశాల చెర్మెన్ రాధాకృష్ణ, కరస్పాండెంట్ శారద, ప్రదానోపాధ్యాయులు కార్తిక్ రెడ్డి, అధ్యాపక బృందం ప్రశంశిస్తు,అభినందలతో ముంచెత్తారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవీరెడ్డిపల్లి లో నూతంగా నిర్మించిన శ్రీ యాతం బావి గంగమ్మ అలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆహ్వా నం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. గ్రామస్తు లు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి దృశ్యాలువలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. తమ వంతు విరాళంగా 15 వెలు రూపాయలు అందించారు.ఎంపీపీ రమణా రెడ్డినీ మ ర్యాద పూర్వకంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి , ఎంపీటీసి జొన్నా సుజాతమ్మ, డైరెక్టర్ ఆదిమూర్తి, మంజు నాథ్, శంకర్, గోపాల్ రెడ్డి, జే.ఇ.సి కన్వీనర్ రాజశేఖర్. పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండా కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త శివకుమార్ నాయక్ ఆదివారం ఆత్మహత్యకు పాల్ప డగా, సోమవారం ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు తుమ్మల నాయుడు, వినోద్ బాబు, చరణ్ కుమార్, శివా తదిత రులు పరామర్శించా రు. బాధిత కుటుం బానికి ఆర్థిక సాయం అందజేశారు.



## శాస్త్రోక్తంగా గణపతి, పార్వతి పరమేశ్వరుల విగ్రహాల ప్రతిష్ట

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల చెందిన బొట్టు సాంబశివ లక్ష్మీదేవి అమ్మ ల కుమారుడు బొట్టు నాగరాజు బొడ్డు అరుణ కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక బస్టాండ్ సమీపంలోని శివా లయం నందు గణప తి, పార్వతీ పరమే శ్వరుల పంచలోహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా మేళతారాల తో వారి స్వగృహం నుండి ఆలయం వరకు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో పూజా కార్యక్ర మాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు పేద పండితులు ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులతో పాటు స్నేహితులు బంధువులు మండల కేంద్ర వాసులు పాల్గొ న్నారు. పాల్గొన్న వారికి బొడ్డు నాగరాజు కుటుంబ సభ్యులు ప్రసాదాలు భోజన వసతి కల్పించడం



జరిగింది. కార్యక్ర మాన్ని శాస్త్రతంగా నిర్వహించామని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కందికుంట సమక్షంలో చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో కి వైసిపి పార్టీ నుండి పెద్ద ఎత్తున టీడీపీ లోకి చేరికలు కొనసాగుతు న్నాయి. అందులో భాగంగానే సోమవారం కదిరి పట్టణంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ స్వగృహంలో తలుపుల మండలం చంద్రా నాయక్ తండాకు చెందిన 30 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి కండవాలు వేసి సాధారణంగా ఆహ్వా నించారు. కార్యకర్త లు, నాయకులు రెండు నెలలు పాటు కష్టపడి పని చేయాలని సూచించారు. చంద్ర బాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజ ల లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి పథకం పేదల సంక్షేమం కోసమే నంటూ వివరించాలని, తద్వారా గెలుపు మన దే నంటూ కార్యక ర్తలకు ఉద్బోధ చేశారు. కార్యక్రమంలో తలుపుల మండల టిడిపి నాయకులు మేడా శంకర్, రామ కృష్ణారెడ్డి, దేవేంద్ర, ఓబులరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, విశ్వనా థరెడ్డి, రమణ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దుద్దుకుంట



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంచరవాం డ్లపల్లి గ్రామానికి చెందిన సింగల్ విండో అధ్య క్షులు బొమ్మిరెడ్డి సూర్యనా రాయణ రెడ్డి అన్న కుమా రుడు నరేష్ కుమార్ రెడ్డి నూతన గృహప్రవేశంలో పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరై, పూజలో పాల్గొనగా నరేష్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యుల కు ఎమ్మెల్యే దుద్దుకుంట అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, షబ్బీర్, ఆదినారా యణ, స్థానిక వైసిపి నాయకులు రంగారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కొండారెడ్డి, నాగరాజు, జనార్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఎఫ్ఏ -4 పరీక్షలు తనిఖీ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ళ మండలంలోని కె గొల్ల హట్టి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న ఎఫ్ఏ -4 పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాలలోని రికార్డులను మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థుల కు నాణ్యమైన శుచి రుచి కలిగిన భోజనం వడ్డించాలని ఏజెన్సీ కి ఆదేశించారు.ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు లెసన్ ప్లాన్లు మరియు ఉపాధ్యాయుల డైరీ తదితర విషయాలు తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు.



## ఎమ్మెల్యే దుద్దుకుంట సతీమణి అపర్ణ రెడ్డి గ్రామాల్లో ప్రచారం..



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంటా శ్రీధర్ రెడ్డి సతీమణి మండలంలోని గ్రామాలలో విస్తృ తంగా పర్యటిస్తూ ఇంటిం టా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో మార్ గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. మండలం లోని బొగ్గలపల్లి, బి. రామా పురం సోమ వారం అపర్ణ రెడ్డి వైసిపి గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని మరోమారు గెలిపిం చాలని ఓటర్లను అభ్య ర్థించారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి రాక సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యక ర్తలు గ్రామస్తు లు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి



తనకల్లు, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న వైఎస్సార్ సీపీ అభ్య ర్థుల విజయానికి పని చేయా లని హిందూ పూరం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ పేర్కొ న్నారు. ప్రముఖ పారిశ్రా మిక వేత్త, ఎంజీ గ్రూప్స్ అధినేత ఎంజీ రెడ్డిని సోమవారం బెంగు ళూరు లోనీ ఆయన నివాసంలో ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఎంజీ రెడ్డి దంప తులు బోయ శాంత మ్మను దుస్సాలవాతో ఘనంగా సన్మానం చేసి, జ్ఞాపికను అంద జేశారు. బోయ శాంత మ్మ మాట్లాడు తూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజ లు ఆనందంగా ఉండా లంటే జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాల న్నారు. త్వరలో జరగ బోయే ఎన్నికల్లో వైఎ స్సార్సీపీ విజయానికి అండగా ఉండాలని కోరారు. ఎంజీ రెడ్డి స్పందిస్తూ హిందూ పురం పార్లమెంటు , కదిరి అసెంబ్లీ అభ్య ర్థులు బోయ శాంత మ్మ, బీఎస్ మక్బూల్ అహమ్మద్ విజయం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమం లో పలువు రు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొ న్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని మిట్ట పల్లి పంచాయతీ వనుకువారిపల్లి కు చెందిన డి.రామకృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకు న్న ఎమ్మెల్యే దుద్దికొండ శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి గ్రామానికి చేరుకొని భౌ తిక ఖాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నే ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# గడువులోపు పెండింగ్ అర్జీలను పరిష్కరించాలి

## – జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఆర్డీఓ జి.వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 287 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలకు నాణ్యతగా పరిష్కారం చూపించాలని, సకాలంలో అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతినిత్యం మానిటర్ చేస్తూ అర్జీలకు పరిష్కారం చూపించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, వెప్మా పీడీ విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, మార్కెటింగ్ ఏడి చౌదరి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, డిఎల్డిఓ ఓబులమ్మ, ఎల్డిఎం సత్యరాజ్, డిసిఓ ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల వ్యతిరేకి జగన్‌రెడ్డి : కాలవ





**రాయదుర్గం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగడుగునా బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నాడని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. జయహో బిసి కార్యక్రమంలో భాగంగా మొదట సోమవారం సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుండి మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపం సభా ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ జయహో బిసి కార్యక్రమంలో మాట్లాడారు. నాలుగున్నరేళ్ల వైసిపి ప్రభుత్వంలో బిసిపై అనేక దాడులు జరిగాయన్నారు. సుమారు 76మంది బీసీలను దారుణంగా పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం వైసిపిదేనన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నలుగురు రెడ్లకు రాసిచ్చాడని కాలవ మండిపడ్డారు. వైసిపి సర్కారు టిడిపి బిసి నాయకులను అక్రమ కేసులతో వేదిస్తోందన్నారు. తూతూ మంత్రంగా బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులన్నీ పక్కదారి పట్టిస్తున్నాడన్నారు. తెలుగుదేశం పార్టీ జయహో బిసి కార్యక్రమం ద్వారా బిసిలకు అండగా నిలుస్తోం దన్నారు. చంద్రబాబు పాలన ద్వారానే బిసిలకు రక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తన ఆర్థిక ప్రయోజనాల కోసమే రాయదుర్గానికి వచ్చాడన్నారు. ఏనాడు ప్రజలకు అందుబాటులో ఉండడని స్వయంగా ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యే, ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉండి రాయదుర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమేనన్నారు. మెట్టు గోవింద రెడ్డి కేరాఫ్ అడ్రస్ బెంగళూరు అని కాలవ ఎద్దేవా చేశారు.తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, రైతు కష్టాలపై పోరాడుతున్నానని తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో తాను 50 వేల మెజారిటీతో గెలుస్తానని కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్టయ్య, రాష్ట్ర బిసి సెల్ నాయకులు గంజి నాగరాజు, తలారి ఆదినారాయణ, వెంకట శివుడు, రాష్ట్ర కుర్ని సాధికారత కన్వీనర్ ట%శీ%కశాల హనుమంతు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు బుదురు తిప్పేస్వామి, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మాండల కన్వీనర్లు కురుబ హనుమంతు, లాలేప్ప, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, సుమలత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్చువల్ ద్వారా శంకుస్థాపన, ప్రారంభోత్సవం..

చేన్నేకోతపల్లి , మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి, 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జ లు , అండర్ పాస్ లు జాతికి అంకితం ఇస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే వర్చ్యువల్ గా నిర్వహించిన శంకుస్థాపన , ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , శాసన మండలి సభ్యులు మంగమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి రోజూ మూడు కోట్ల ప్రయాణీకులను గమ్యం చేరుస్తూ భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అత్యంత రద్దీ కలిగిన రైలు మార్గాలలో ఒకటిగా నిలుస్తూ, సుమారు 1,14,500 కి.మీ దూరంతో, దాదాపు 7500 స్టేషన్లతో, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో సుమారు పద్నాలుగు లక్షలు ఉద్యోగులను కలిగి వున్న సంస్థ మన భారతీయ రైల్వే, మరి ఇలాంటి రైల్వే శాఖలో నేడు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జ లు మరియు అండర్ పాస్ లు జాతికి అంకితం చేయడం చాలా సంతోషకరమని, కొనియాడారు. అనంతరం రైల్వే శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ ఇంజనీర్ శ్రీ షెకావత్ , స్థానిక జడ్.పి.టి.సి మెట్టు గోవిందరెడ్డి, యం.పి.పి మజ్జిగ అంజలి, సర్పంచు ధనశ్రీ, పవన్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, రైల్వే శాఖ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# విద్యార్థులు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**



శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫా ర్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూ నిట్-1 ప్రత్యేక శిబిరం నాల్గవ రోజు భాగంగా ఓటు వేయడం ,సామాజిక బాధ్యత, కెరీర్ ప్లానింగ్ గురించి సోమవారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిధిగా.బి.భరత్ , శ్రీ కృష్ణ దేవరాయ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ పి.సోమశేఖర్ , ప్రోగ్రాం ఆఫీసర్ పి.సత్యసౌమ్య 70 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.భరత్ మట్లాడుతూ విద్యార్థులకు ప్రేరణాత్మకమైన ,స్ఫూర్తిదాయకమైన ప్రసంగం ఇచ్చారు. ఓటు, కెరీర్ ప్రణాళిక ప్రాముఖ్యత గురించి వివరించారు .ఎన్నో ఉదాహరణలు విద్యార్థులకు చాల చక్కగా వివరించారు.ప్రతి ఒక్క ఓటు చాల విలువైనదాని చెప్పారు. ఓటుని సరైన పద్ధతిలో ఎలా వినియోగించాలో చెప్పారు. కెరీర్‌లో ఎప్పుడు అందరికి పెద్ద గోల్స్ ఉండాలని వివరించారు. సామాజిక బాధ్యతల గురించి చాలా చక్కగా వివరించారు.

# వైభవంగా మాగోడు రంగనాథ స్వామి పూల రథోత్సవం

## – ఉత్సవంలో మొక్కలు తీర్చుకున్న భక్తులు

రొళ్ల, మేజర్ న్యూస్ : మండలానికి సమీపంలో కర్ణాటక రాష్ట్రము శిర తాలూకా మాగోడు గ్రామంలో వెలసిన కంభద రంగనాథ స్వామి వారి పూల రథోత్సవం సోమవారం మధ్యాహ్నం శాస్త్రోక్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయం ఆవరణంలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకం గా వివిధ రకాల పూలు, బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేసి దేవాలయం మాడ విధులా గుం డా ఊరేగింపుగా చేసి అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తిని రథం లో ఉంచి ప్రత్యేక పూజల తో ఉత్సవాన్ని నిర్వహించారు .ఉత్సవంలో ఆంధ్ర నుండి గాకా కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని మొక్కుకు రథానికి పూలహారాలు,పూల దండలు వేయించి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు .





# ఆకట్టుకున్న లలిత నాట్య కళానికేతన్ నాట్యములు

**- గురువు బాబు బాలాజీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లులోని వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ వాగ్దేవి సకలకళా సంస్థవారు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన, నృత్య నీరాజనం కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య ఆచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ శిష్య బృందం నాట్యములు అందరినీ ఆకట్టుకున్నాయి. రామ లాలిత్యతోపాటు 12 మంది పాల్గొని నటించి “నటరాజ నర్తన నంది” అవార్డులను పొందారు. గురువు బాబు బాలాజీ కి కాశీ విశ్వేశ్వర అవార్డుతోను కమలా బాలాజీ రామ లలిత్యాలకు శివపాద నర్తనం అనే అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డులు సత్కరిన కమిటీ సభ్యులు నాగేంద్ర యాదవ్ ఆలయ అధ్యక్షులు భాస్కర్ చేతులు మీదుగా అందుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని బాబు బాలాజీ తెలిపారు. బాబు బాలాజీ, కమలా బాలాజీ రామ లలిత తో పాటు శిష్య బృందం నోబితా, దక్ష, మహాలక్ష్మి, మానస, యోగిత, విష్ణు ప్రియ, లిఖిత, ఈసా, నేహానందన, జయ



కార్తికేయ, దేవాన్సీ, నవీషా, వెంకట, హిమశ్రీ లు కూడా పాల్గొని అవార్డులు పొందడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల పట్ల ధర్మవరం ప్రతిష్టను ఇనుమడుకు చేసిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ బృందం వారికి పట్టణ అధికారులు, కళాకారులు, శ్రేయోభిలాషులు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**- ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో మార్చి 5వ తేదీ మంగళవారం సాయంత్రం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ, ఆలయ యజమానులు, శివదీక్ష మాలధారణ కమిటీ, కల్యాణోత్సవ ఉభయ దాతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో శివదీక్ష మాలధారణ వారిచే కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ద్వారకనాథ్ శర్మ మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ యజమానులు, కల్యాణోత్సవ ఉభయ దాతలు, భక్తాదుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరము ఈ కళ్యాణ ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళ్యాణ ఉత్సవ వేడుకల తర్వాత అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా మార్చి ఆరవ తేదీ బుధవారం సాయంత్రం పట్టణ పురవీధుల గుండా గ్రామసభ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి



మార్చి 8వ తేదీ శుక్రవారం మహా శివరాత్రి కార్యక్రమం ఏర్పాట్లు కూడా సర్వం సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. కావున భక్తాదులు ఈ కళ్యాణోత్సవ వేడుకలతో పాటు గ్రామోత్సవము, మహాశివరాత్రి, కార్యక్రమాలను తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు. శివదీక్ష మాల ధారణ భక్తాదులు పాల్గొన్నారు.

## అబాకస్ వేదిక్ మాథ్స్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విశ్వం ఎడ్యుకేట్ స్కూల్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మాథ్స్ జిల్లా లెవెల్ కాంపిటీషన్లో ధర్మవరం పట్టణంలోని రూపా రాజా పీసిఎంఆర్ విద్యార్థులు ప్రతిభ కనపరచడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ, చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జిల్లా లెవెల్ కాంపిటీషన్లో స్టార్ జూనియర్ లెవెల్ 3 లో రెండవ తరగతి చదువుతున్న ఆపియా మొదటి బహుమతి కాగా, సీనియర్ లెవెల్ రెండు ఐదవ తరగతి చదువుతున్న సాయి సమీత రెండవ బహుమతిని, స్టార్ జూనియర్ లెవెల్ ఒకటిలో ఒకటి వ తరగతి చదువుతున్న ఉషశ్రీ మూడవ బహుమతిని సాధించడం జరిగిందన్నారు. అనంతరం హర్షవర్ధన్ రూపు రాజా కృష్ణతోపాటు జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి ,ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత విద్యావిధానానికి అనుగుణంగా విద్యార్థులు తమను తాము మలుచుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గణితములో తమ తెలివితేటలతో క్యాలిక్యులేటర్ కన్నా ముందు ఉండాలని తెలిపారు విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసి గణితములో మంచి ప్రతి ఘనపరిచిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, మండల కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగే కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ సభకు మండలం నుండి 16వాహనాలలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు గాజుల మారుతి, వడ్డీ వెంకటేష్, చిన్న వెంకటేశు, ప్రకాష్, కార్యకర్తలు తదితరులు కలరు.

## కాలవ శ్రీనివాసులను కలిసిన బిఎస్.కృష్ణారెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, పోలిట్ బ్యూరో సభ్యులు, అనంతపురం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులను టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సోమవారం రాయదుర్గం పట్టణం నందు రాయదుర్గం నియోజకవర్గం



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా కాల్వ శ్రీనివాసులును ఎంపిక చేసినందుకు తన స్వగృహంలో కాల్వ శ్రీనివాసులు కలిసి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ తరపున, లీగల్ సెల్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మంచి మంచి పదవులు పొందాలని రాష్ట్ర అభివృద్ధికి కాల్వ శ్రీనివాసులు అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో మంత్రిగా అనేక అభివృద్ధి పనులు చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రైతులకు 9గంటల విద్యుత్ సరఫరా చేయండి

**-పంటలను కాపాడండి**

**-ట్రాన్స్కో అధికారులకు బీజేపీ వినతి**



**ధర్మవరం మేజర్ న్యూస్** వ్యవసాయబావుల వద్ద పంటలు సాగుచేసే రైతులకు 9గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాచేసి వారిపంటలు కాపాడాలని ట్రాన్స్కో అధికారులకు బీజేపీ నాయకులు విన్నవించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేగోనుగుం ట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు సోమవారం మార్కెట్ వీధిలోగల ట్రాన్స్కో కార్యాలయం వద్దకువెళ్లి అధికారికి వినతిపత్రం అందజే శారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 9గంటల నాణ్యమైన విద్యుత్ను రైతులకు అందిస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ప్రసు తం 5గంటలు మాత్రమే వ్యవసాయ బావులకు సర ఫరా చేస్తున్నారన్నారు. దీంతో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు మండిపడ్డారు. కావున విద్యుత్ శాఖ అధికారులు స్పందించి 9గంటల నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటిసతీష్ కుమార్, డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, గూండపుల్లయ్య, తుంపర్తిపరమేశ్,గొట్లూరు చంద్ర, నారాయణస్వామి యాదవ్, దుస్సాక్రిష్ణ, చిలకం సూర్యనారాయణరెడ్డి, బోడగలగిరిధర్, నబీరసూల్, మార్క్రెటహీం, రాజశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల నూతన నిబంధనలు రద్దు చేయాలి

**- ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు నూతన పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నిబంధనలను వెంటనే రద్దుచేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి కలసి స్థానిక ఆర్డిఓ వెంకట శివారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన చేనేత కార్మికులకు పింఛన్లను మంజూరు చేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో తమకు జనవరి నెల నుంచి చేనేత పెన్షన్ వస్తుందని సంతోషపడిన కార్మికులందరూ కూడా నిరాశకు గురి కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం చేనేత కార్మికులు పెన్షన్ పొందాలంటే, రెండు సంవత్సరాల పాటు చేనేత వస్త్రాలకు ఉపయోగించే వార్పులు, రేషన్ కొనుగోలుకు సంబంధించిన జీఎస్టీ బిల్లులు, ఆన్లైన్ ద్వారా వేతనాలు పొందుతున్నట్లు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరి అని చెప్పడం బాధాకరమని వారు తెలిపారు. కొత్త నిబంధనలను రద్దుచేసి 45 ఏళ్లకే పెన్షన్ను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు ఆదినారాయణ, బాబు, శ్రీధర్, శ్రీనివాసులు, చట్టా గంగాధర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేతులు కడిగే యంత్రం ప్రారంభోత్సవం

**- మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుర పాలక సంఘ కార్యా లయం లో నూతనంగా చేతులు కడుగు యంత్ర మును కమిషనర్ రామ్కుమార్ ప్రా రంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఈ హ్యాండ్ వాష్ మిషన్ యందు కరోనా రాకుండా ఉండేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్



ఆఫీసుకు వచ్చు ప్రజలకు, అధికారులకు, సిబ్బంది తప్పనిసరిగా చేతులు కడుక్కొని కార్యాలయంలోకి రావాల్సి ఉంటుందని తెలిపారు. దీనివలన కరోనాను కట్టడి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెప్మా తరపున ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీకి పంపిణీ చేసిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, టిపిఆర్ఓ సుబ్బరాయుడు, సి ఎం ఎం వెంకటేశులు, సమైక్య లీడర్లు సిబ్బంది, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమష్టిగా పని చేద్దాం... టిడిపి జనసేన కూటమిని అధికారంలోకి తీసుకువద్దాం

## – జనసేన డివిజన్ నాయకులకు టి.సి.వరుణ్ పిలుపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన ,టిడిపి నాయకులు సమష్టిగా పని చేసీ... వచ్చే ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకొద్దామని జనసేన అనంతపురము అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం నగరం లోని పలు డివిజన్ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను తీసుకెళ్లడంతో పాటు జనసేన – టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అన్ని విధాలుగా జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పించాలన్నారు. మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉంటానని 2024 సార్వత్రి ఎన్నికల్లో జనసేన టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టి.సి.వరుణ్ ఉద్బోధించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# అనంత కలెక్టరేట్‌లో ఎమ్మార్పీఎస్ నేత బీసీఆర్ దాస్ ఆత్మహత్యయత్నం

- వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు
- కార్యకర్తలకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై రెండు నెలలుగా పోరాటం
- అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా జరగని న్యాయం
- దళితులకు జరుగుతున్నా అన్యాయాన్ని భరించలేక దాస్ ఆత్మహత్యయత్నం





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ సోమవారం అనంతపురము కలెక్టరేట్ లో జరిగిన స్పందనలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. కురుగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు 2010లో కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో న్యాయం చేయాలని స్పందనలో విన్నవించేందుకు కార్యకర్తలతో కలసి బీసీఆర్ దాస్ వచ్చారు. ఈ సందర్భంగా దాస్ జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడుతూ రెండు నెలలుగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇళ్ల స్థలాల విషయంలో న్యాయం చేయాలని పోరాడుతున్నా, అనేక మార్లు విన్నవించినా స్పందించారా,,, న్యాయం చేయరా...ఎప్పుడు న్యాయం చేస్తారని అడుగుతూ..... దళితులంటే ఇంత నిర్లక్ష్యమా అని జేబులో వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందును అక్కడే తాగి ఆత్మహత్యయత్నాకికి ప్రయత్నించారు. వెంటనే దాస్‌ను పోలీసులు అక్కడి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వైద్యం అందించారు. సాయంత్రానికి బీసీఆర్ దాస్ ఆరోగ్యం కాస్త కుదుటపడిందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అయితే అనంతపురము రూరల్ మండలం కురుగుంట గ్రామ పంచాయితీలోని 41-1,41-3, 41-3బిలో 278 మంది ఎమ్మార్పీఎస్ నాయకులకు మూడు విడతలుగా ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దు చేశారని అధికారులు తెలుపడంతో గత రెండు నెలలుగా బీసీఆర్ దాస్ నేతృత్వంలో పోరాటాలు చేస్తూ వస్తున్నారు. దళితులకు కేటాయించిన ఇళ్ల పట్టాల స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక వైసీపీ నాయకులు కలసి సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి సహాయంతో రెవిన్యూ రికార్డులు మార్చి ఆక్రమించుకోవాలని చేస్తున్నారని దాస్ అనేక మార్లు విమర్శలు చేశారు. దళితులకు చెందిన భూమి దక్కదని, తన జాతి ప్రజలకు జరుగుతున్నా అన్యాయాన్ని భరించలేక చివరకు బీసీఆర్ దాస్ ఆత్మహత్యయత్నించారని, ఆయనకు ఏమైనా జరిగితే స్థానిక వైసీపీ నాయకులు, రెవిన్యూ అధికారులే కారణమని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీఆర్ దాస్‌ను నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**– రైతాంగాన్ని ఆదుకో వాలి.. గోనుగుంట్ల వర్గీ యులు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అప్రకటిత విద్యుత్ కోతలు, లోవోల్టేజీ కార ణంగా లక్షలాది రూపా యలు వెచ్చించి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యుత్ వినియోగ దారులు తీవ్ర ఇబ్బం దులకు గురి అవు తున్నారని సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లోని ఏఈ కార్యాలయం ఎదుట గోనుగుంట్ల వర్గీయుల ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. మండ ల వ్యాప్తంగా కొంతకా లంగా ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందని వారన్నారు. ఖరీఫ్ సీజన్లో పంట నష్టపోగా రబీ సీజన్లో లక్షలాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయ బావులు కింద సాగుచేసిన వాణిజ్య పంటలు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా దెబ్బ తింటున్నాయన్నారు. లో వోల్టేజీ కారణంగా వేలాది రూపాయలు విలువ చేసే విద్యుత్ మోటర్లు కాలిపోతు న్నాయన్నారు. విద్యు త్ కేబుల్ లో చోరీలకు గురి అవుతున్నాయని వాపోయారు. గతంలో పొడరాళ్లపల్లి, పరిసర ప్రాంతాలలో సుమారు 70 మంది రైతులు పంటలు మోటర్లు , కోల్పోవడం జరిగింద న్నారు. మండల వ్యాప్తంగా విద్యుత్ కోతల కారణంగా రైతు లు పెద్ద ఎత్తున నష్టపో తున్నారన్నారు. నష్ట పోయిన రైతులు ఆందోళన చేపట్టిన తాత్కాలిక ఉపశమనా చర్యలు చేపడుతు న్నారని, శాశ్వత చర్యలు చేపట్టకపో వడంతో సమస్య పరిష్కారం కాకుండా ఉండిపోయిందన్నారు. ప్రభుత్వం రైతాంగ అవసరాల నిమిత్తం రోజు 9 గంటల నాణ్య మైన విద్యుత్తు సరఫ రా చేస్తున్నట్లు ప్రకటి స్తున్న క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నరు. ప్రభుత్వ అసమర్థత కారణంగా పంటలు నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకో వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఏఈ సుబ్రహ్మ ణ్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో నారాయణ స్వామి, దేవేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జయ కృష్ణ, సురేష్ రెడ్డి, రవి, బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి

## – అధికారులకు వై కొత్తపల్లి గ్రామస్తుల వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆత్మకూరు మండలం పి. యాలేరు పంచాయతీ వై కొత్తపల్లి గ్రామంలోని సర్వేనెం.174లోని 14 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఆత్మకూరు మండలం తహసిల్దార్, ఎంపీడీవోలకు సోమవారం టిడిపి నాయకులు స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎవరు ఆక్రమించుకోకుండా , ప్రభుత్వ ఆధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుజ్జుల వెంకటేష్, బోయ రామాంజనేయులు, బోయ లక్ష్మీనారాయణ ,ఓబులప్ప ,నారాయణ ,బోయ జయప్ప ,సదాశివరెడ్డి ,బోయ రమేష్, వై కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలోని 10 వార్డు సచివాలయంలో వాలంటరీలకు వందనం అనే కార్యక్ర మాన్ని సచివాలయ ఎడ్యుకే షన్ సెక్రెటరీ కార్తీక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కౌన్సిలర్ దిల్షాద్ ఉన్నిసా, వైఎస్ఆర్సిపి పట్టణ మాజీ అధ్యక్షు లు కెఎస్ బహావుద్దీన్ హాజర య్యారు. వార్డుకు సంబంధించి నటువంటి 5వ క్లస్టర్ వాలంటరీ దర్బా రున్నిసా కి సేవా వజ్ర అనే మెడల్ , 25 వేల నగదు ప్రోత్సాహకం తో పాటు సర్టిఫికెట్ ను ప్రధానం చేయడం జరిగింది. ఈమెను అభినందిస్తూ, అదేవి ధంగా మిగతా 12 మంది వాలంటీర్లం దరికీ సేవా మిత్రా అనే అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అందరికీ శాలువాలు కప్పి సేవా మిత్ర సర్టిఫికెట్ ను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సచివా లయ సిబ్బంది అసిఫ్, బాబజాన్, కృష్ణ మూర్తి,లోకేష్, వైఎస్ఆర్సిపి స్థానిక నాయకులు మౌల, షనవాజ్, మస్తాన్ ఖాన్, గృహ సారథులు రహంతుల్లా, మహమ్మద్, మన్సూర్, ఖలీల్,ఖ లందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడికి ఎస్కేయూ పీహెచ్‌డీ ప్రదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలోని ఇందిరా గాంధీ పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కడియాల అనిల్ కుమార్ కు ఆర్థిక శాస్త్రంలో ఎస్కేయూ పీహెచ్డీ ప్రధానం చేసింది. ప్రొఫెసర్ డాక్టర్ జి వెంకట నాయుడు పర్యవేక్షణలో "అనంతపురం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ సంబంధించి ఆర్థిక వృద్ధి, అభివృద్ధిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని అనిల్ కుమార్ సమర్పించారు. అందుకుగాను శ్రీ విశ్వవిద్యాలయం ఆయనకు పిహెచ్డి ప్రధానం చేసింది. పిహెచ్డి అందుకున్న అనిల్ కుమార్‌కు పలువురు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీపీకి వినతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రము లోని కమ్మరాయు బావా సాబ్ వీధికి చెందిన మహిళలు నీటి సమ స్యను తీర్చాలని సోమ వారం ఎంపీపీ రమణా రెడ్డికి విన్నవించుకున్నారు. ఎంపీపీ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారుల తో ఫోన్ లో మాట్లాడీ సమస్యను వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు.ఎంపీపీ రమణారెడ్డికి గ్రామ స్తులు దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, డైరెక్టర్ అదిముర్తిలున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :నగరంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆర్ట్స్ కాలేజ్ సబ్ స్టేషన్ ఏ ఈ ఈ నాగవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8:30 గంటల నుంచి రెండు గంటల వరకు శ్రీనివాస్ నగర్ రామచంద్ర నగర్ షిరిడి నగర్ లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. శ్రీనివాస్ నగర్ పీడర్లో చేపడుతున్న మరమ్మతు పనులకు సంబంధించి విద్యుత్కు అంతరాయం ఉంటుందని ఆమె తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని తెలియజేశారు.

# ప్రాథమిక చికిత్సపై శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ అనం తపురం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పదం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై శిక్షణ తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ శిక్షణలో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమికంగా చికిత్స ఎలా అందించి ప్రాణాపాయ స్థితి నుండి తమను తాము , ఇతరులను కాపాడుకోవడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆర్ఎంపీలు, ఫ్యాక్టరీలు, కంపెనీలలో పనిచేసే ఉద్యోగస్తులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కాలేజీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. శిక్షణ అనంతరం వారికి సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ న్యూ ఢిల్లీ నుండి ఉత్తీర్ణత ధ్రువపత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు మార్చి 5వ తేదీ లోపు సెల్ నెం: 7569979322 , 9390982098 కు ఫోన్ చేసి మీ పేరును నమోదు చేసుకోవాలని,



ఇండియన్ రెడ్ క్రాస్ అనంతపురం శాఖ ఆఫీస్ పనివేళలో స్వయంగా వచ్చి సంప్రదించాలని తెలిపారు.

# మోదీని, జగన్‌లను ఇళ్లకు పంపితేనే దేశం రాష్ట్రం సుభిక్షం

**– ఇండియా కూటమి గెలుపు కోసం కలిసి వచ్చే పార్టీలతో పని చేస్తాం – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం జగన్ లక్షల కోట్ల అప్పుల్లో ముంచేశారాని, వీరిద్దరిని వచ్చే ఎన్నికల్లో ఇళ్లకు పంపితేనే దేశం ,రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, అనంతపురం సత్య సాయి జిల్లాల కార్యదర్శులు జాఫర్, వేమయ్య యాదవ్ లతో కలసి విలేకర్ల సమావేశం ఎర్పాటు చేశారు. ఈ సంధర్బంగా రామక్రిష్ణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఓటర్లను ప్రలోభావితం చేసేందుకు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని మండి పడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. రైతాంగాన్ని కాపాడుతామాని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఢిల్లీకి వచ్చే రైతులపై కాల్పులు జరిపారని కనీసం మద్దతు ధర అడిగే పరిస్థితి కూడా లేకపోయిందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఆ కాల్పుల్లో మరణించిన రైతే ఇందుకు సాక్షమని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ వెళ్ళడానికి రైతులకు హక్కు లేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో ఉన్న ప్రధాని తో సహా మంత్రులు,అధికారులు రైతులు పండించే అన్నం తింటున్నారా లేక కృత్రిమ ఆహారం తింటున్నారా అంటూ ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వం అన్నివిధాలా ఫెయిల్యూర్ అయ్యిందని మహిళా సంక్షేమం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. పంపుతామని బెదిరించడం ప్రధాని మోదీ నియంతృత్వానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు లో బీజేపీ హస్తముందని మోదీ, అమీత్షాలకు తెలియకుండా సిఎం జగన్ చంద్ర బాబు ను అరెస్టు చేయగలడా అంటూ సూటిగా ప్రశ్నించారు.ఇలాంటి బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలను అడ్డుకోవాలని ప్రతిపక్ష పార్టీల నాయకులకు



పిలుపునిచ్చారు.దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వచ్చి నరేంద్ర మోదీ ప్రధానిగా ఉంటే దేశంలో ప్రజా స్వామ్యం, లౌకిక రాజ్యం ఉండదని స్పష్టం చేశారు. ఇది చాలదన్నట్లుగా రాష్ట్రంలో బలమైన టీడీపీ, వైసీపీ లు సైతం మోదీకి దాసోహమంటున్నాయని చంద్రబాబు,జగన్ లకు చేవచచ్చిపోయారని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నగర వీధుల్లో తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం బాగుండాలి. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలని కోరుకునే వారు తమ ఇండియా కూటమితో కలసి రావాలని పిలుపు నిచ్చారు. జగన్ కు ఒక్కసారి అవకాశమిస్తేనే రాష్ట్రాన్ని నాశనం చేశాడని విరుచుకు పడ్డారు.ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి అప్పు తెస్తెనే పింఛన్లు, జీతాలు చెల్లిస్తారని అభివృద్ధి కార్యక్రమాలు శూన్యమని చెప్పుకొచ్చారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని 11 లక్షల కోట్ల రూపాయల అప్పుతో ముంచేశాడని బయట పడే మార్గమే కనబడటం లేదని ఏకరువు పెట్టారు.ప్రజలే ఆలోచించాలని చేతగాని దద్దమ్మలను ఎమ్మెల్యే, ఎంపిలు గా చేస్తే మరో సారి ఇదే దుర్గతి పడుతుందని అలాంటి వారిని ఓడించేందుకు తమ ఇండియా కూటమితో కలసి రావాలని రామక్రిష్ణ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవ రెడ్డి, నారాయణ స్వామి, రమణ,సంతోష్ కుమార్, కుళ్ళాయ్ స్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభకు భారీగా తరలిన పురం కాంగ్రెస్ నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో సోమవారం నిర్వహించిన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమరభేరి మహాసభకు హిందూపురం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు,ఈ సందర్భంగా రాబోవు ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా లేదా పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలవాలనిఆశిస్తూ అందుకు తగ్గట్టుగా పార్టీ అధిష్టానానికి తమ బయోడేటను అందించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ ఎంఏ రహుఫ్ ఆధ్వర్యంలో హిందూపురం నుండి దాదాపు 200 మంది ఒక బస్సు,15 కార్లలో బయలుదేరి వెళ్లారు, ఈ సందర్భంగా అనంతపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమరభరి మహాసభ జయ ప్రదం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రహుఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీగా ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేశారు, మధ్యాహ్నం 3-30 నిమిషాలకు రహమత్పూర్ కు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, భారత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మెంబర్లు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు చేస్తూ అనంతపురం కు బయలుదేరారు, ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం, స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహం, జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాలకు పూలమాలవే సి నివాళులర్పించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో బాణసంచారాలు పేల్చుతూ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అనే నినాదాలు చేస్తూ పురం ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా అనంతపురం కు బయలుదేరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంకే యూనస్ ,అబ్బ సయ్యద్, పిరుసాబ్, ఆసిఫ్ భాషా( లీగల్ సెల్)బాబా ఫక్రుద్దీన్, మహబూబ్ ఖాన్, ఆసిఫ్ భాష, నయాజ్,ఇద్రిస్, రిజ్వాన్, ఇలియాజ్ విరివిగా మహిళలు పాల్గొన్నారు.





# ఘనంగా బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి.సద్లపల్లి గ్రామంలో సోమవారం నాడు బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెల్లవారు జామున మూడు నాలుగు మధ్యన నారాయణ, సూర్యనారాయణ సమేత బసవేశ్వర స్వామి విగ్రహాల కు ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. అనంతరం కళా హెూమము, దేను దర్శనం , కదలిచెదనము, దర్పణ దర్శనము పూజ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 8.30నుండి ఆదిత్య రుద్ర హెూమాలు నిర్వహించారు.11గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి వార్లకు మహా కుంభ అభిషేకం,పంచామృత ,రుద్రాభిషేకం, మహామంగళహరతి జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజాకార్యక్రమాలు సర్పంచ్ అశ్వర్త నారాయణ, జడ్పిటిసి సభ్యులు బాణాల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నాగజ్యోతి,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నారాయణస్వామి,మాజీ సర్పంచులు కోటిపన్న, అశ్వర్థ రెడ్డి, నాయకులు నీరు గంటి రవి కుమార్, జెకె ప్రభాకర్ ,కరియప్ప గ్రామప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కందికుంట యశోద దేవి ప్రచార కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను త్వరలో జరగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కంది కుంట యశోదా



దేవి ఓటర్లను కోరారు. గత ఐదు రోజు లుగా కదిరి పట్టణంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు. సోమవారం పట్టణం లోని 17వ వార్డు నందు కందికుంట యశోదాదేవి ఆప్యా యత, ప్రేమాను రాగా లతో ప్రజలను పల కరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. గడప గడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంక టప్రసాద్ గెలిపిం చాల ని ఓటర్లను అభ్యర్థిం చారు. టిడిపి పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే.. పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు ప్రక టించిన సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుం బానికి లభిస్తుం దని వివరించారు. ఇంటిం టా ప్రచారానికి శ్రీకారం చుట్టిన కందికుంట యశోద దేవికి మహిళల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. మా అన్న గెలుపు కోసం మేము కృషి చేస్తామని.. అన్న గెలుపే మా లక్ష్యం అంటూ మహిళలు కందికుంట యశోద దేవికి భరోసా కల్పిం చడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి మహిళా నాయ కురాలు పర్వీన్ భాను, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు

హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు బార్ కౌన్సిల్ కార్యాలయం నందు లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ని సోమవారం నాడు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాదులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చైర్మన్ రమానందన్ కు శాలువాలు, పూల మాలలు తో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రమానందన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. విధంగా రాష్ట్ర వైసీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా రామచంద్రారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి లో గత రెండు రోజులు నుండి శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ప్రత్యేక వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజ లు, దూప దీపనైవే ద్యాలను సమర్పించారు. ఆహ్వానం మేరకు కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు ఆధ్వర్యం లో ఘనంగా స్వాగతం పలికారు.పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మా నించారు. అమ్మవారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉంద న్నారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మ న్ అశ్వర్థ్ నాయుడు, కిరణ్ నాయుడు, గుత్తా ప్రసాద్, సురేష్, మల్లి, వెంకటరమణ, శ్రీ రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్చి 3న ప్రొఫెషనల్ అడ్వాన్స్మెంట్ టెస్ట్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రొఫెషనల్ అడ్వాన్స్మెంట్ టెస్ట్ బి 2023 పరీక్ష మార్చి 3న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి వరలక్ష్మి, జిల్లా పరీక్షల కమిషనర్ గోవిందు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో తిరుపతి, రాజమండ్రి లలో పిఏటి పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అనంతపురం జిల్లా నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. బి ఎస్ సి. ఏపీ. జిఓవి.ఇన్ లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని, తిరుపతిలో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందుగా హాజరుకావాలని వారు తెలియజేశారు.

## దివ్యాంగుడిని అక్కున చేర్చుకున్న ఎమ్మెల్యే



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కంచరవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఆది నారాయణ కొద్దిరోజుల క్రితం తనకల్లు మండ లం కొక్కంటి క్రాస్ సమీ పంలో ఆటో ప్రమాదం లో పూర్తిగా రెండు కాళ్లు కోల్పోవడంతో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆది నారాయణ ను సోమ వారం ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి పరామర్శించి, ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట ఓదార్చి భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుం బానికి కొద్దిమేరా ఆర్థిక సహాయం అందజేశా రు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సౌకర్యాలతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేస్తా నని ఎమ్మెల్యే ఆ కుటుంబానికి ధైర్యం నింపారు. అలాగే అదే గ్రామానికి చెందిన నూర్ గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆ కుటుంబాన్ని పరా మర్శించి కొద్దిమేరా ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు సూర్యనా రాయణ రెడ్డి, సర్పం చులు ఆదినారాయణ, శ్రీధర్ రెడ్డి, షబ్బీర్, వైసిపి నాయకులు రంగారెడ్డి,రవీందర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కొండారెడ్డి, నాగరాజు, జయప్ప ,జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్షను కొత్త విధానంలోనే నిర్వహించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రూప్ 1 పరీక్ష విధానం మారుస్తాం అని పాత పద్ధతిలోని పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించడం తో గ్రూప్1అభ్యర్థులను అయోమయ పరిస్థితికి గురయ్యారునీకొత్త పరీక్ష విధానం ప్రకారం అయినా పరీక్ష నిర్వహించాలి లేదా మూడు నెలలు పరీక్ష వాయిదా వేయాలని. అప్రెంటిస్ విధానం రద్దు చెయాలి 25 వేలతో డీఎస్సీ ఇవ్వాలనీ ఏఐవైఎఫ్ ,నిరుద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ కర్గ్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్ లలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారు ఐదేళ్ల కాలంతోపాటు,డబ్బు, యువ శక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగు లే కుల్చుతారన్నారని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ ,నాయకులు , అనిల్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



## కరాటే పోటీలలో కదిరి విద్యార్థుల ప్రతిభ..

**కదిరి టౌన్, మేజర్ న్యూస్** :హిందూపురంలో 25 వ తేదీన జరిగిన 2వ ఇంటర్ స్కూల్ ఓపెన్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ ,జపాన్ షోటోఖాన్ కరాటే సంస్థ కార్యనిర్వ హకుడు మాస్టర్ రామ చంద్ర ఆధ్వర్యంలో హిందూపురం వాల్మీకి భవనంలో కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతి థులుగా జబర్దస్త్ టీం గడ్డం నవీన్, చిట్టిబా బు,ఆకెళ్ల గోపాల కృష్ణ వారు వచ్చి విద్యార్థు లకు ఒక మంచి కార్య క్రమాన్ని నిర్వహించి కరాటే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ పోటీ లలో షాకీర్ మాస్టర్ దగ్గర శిక్షణ తీసుకుం టున్న కదిరి, ఓ.డి.సి నుండి సుమారు 40 మంది విద్యార్థులు కట విభాగంలో తమ ప్రతిభను ప్రదర్శించి పతకాలను సాధించారు. వివరాలు కదిరి పాఠశాలలు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైన్ పాఠశాల,శ్రీ శాంతినికేథన్ పాఠశాల,సెయింట్ మేరీ పాఠశాల, నారా యణ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజ రయ్యారు. విద్యార్థులు మహమ్మద్ కైఫ్, రీదా ముస్కాన్, మహమ్మద్ కైఫ్, రిహాన్, రబ్బున్, రోషిని, ఆస్వాత్, గిరి చరణ్, జోయ ఫాతి మా, నూరా నాయక్, భవిత్, ఫైజాన్, నవాజ్, జక్రియా, అవంతిక, నేహా, పూజ, తన్విక, జశ్విత, చేతన్, యజ్ఞేష్, లిఖిత,



జాహ్నవి సాయి, మోహిత్ రాం నాయక్,రోహిత్ ఈ 25 మంది విద్యార్థులు 12 బంగారు పతకాలను,9 సిల్వర్ పతకాలను,4 కాంస్య పతకాలను సాధించారు. టోర్నమెంట్ ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫి కూడా కదిరి మాస్టర్ షాకీర్ కి టోర్న మెంట్ కార్యనిర్వాహ కులు,జబర్దస్త్ టీం చేతుల మీదుగా ట్రోఫిని అందించి మాస్టర్ షాకీర్ ని దుషాలువా,మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ లు రంజిత్, చాందిని విద్యార్థుల తల్లిదం డ్రులు స్కూల్స్ యాజమాన్యం విద్యా ర్థులకు అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నాయకుల ప్రజాపోరు యాత్ర..

**తనకల్లు, మేజర్ న్యూస్** : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను ఎండగడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపట్టి న ప్రజా-పోరు యాత్ర సోమవారం కొక్కంటి క్రాస్, తనకల్లు మండల అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో ప నిర్వ హించారు.ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా ప్రజాపోరు యాత్ర రాష్ట్ర కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు తలుపుల గంగా ధర్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తు న్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కూడా ప్రజలకు వివ రిస్తూ, ఈ రాష్ట్ర ప్రభు త్వం కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా సంక్షేమ అభివృద్ధి పథకా లను నిధులను తమవిగా చెప్పుకుంటూ అసత్య ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుం టుందన్నారు. వాస్త వానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజల సంక్షేమ అభివృద్ధి అనేది లేదు కేవలం నవరత్నాల పేరుతో ప్రజల నవ రంధ్రాల నుండి రక్తం కారే విధంగా పన్నులు వసూలు చేస్తూ ప్రజ లను పిడిచి పిప్పి చేస్తుందని విమర్శించారు. అలాగే రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభు త్వం ఉచితంగా బియ్యాన్ని అంది స్తున్న పథకాన్ని కూడా తమదిగా చెప్పుకుం టూ స్టిక్కర్లు అంటిం చుకుంటుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రా లను అభివృద్ధి వైపు నడిపించే భారతీయ జనతా పార్టీ డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపి యొక్క ప్రభుత్వాన్ని గెలిపించి ఆశీర్వదిం చవలసిందిగా పట్టణ



ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పోరు అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజనేయులు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు హాస నాపురం చంటి, జిల్లా కార్యదర్శి మేకల నాగా ర్జున, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు హరి నాయక్, రమేష్ బాబు, చలపతి, సమి వుల్లా, బాబ్జన్, సురేష్, నరేష్, గోవర్ధన్, మైనుద్దీన్, మహిళా మోర్చా నాయకురాలు గిరిజమ్మ కృష్ణవేణి, భారతి, సుమతి పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడానికే ఎన్నికల వేళ శంకుస్థాపనలు?

### - జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : వైసిపి అధికారంలో ఉన్న 57 నెలల పాలనలో అనంత నగర ప్రజలను గాలికి వదిలేసి ఎన్నికలవేళ శంకుస్థాపనల పేరుతో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మోసం జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. సోమవార ఆమె మహిళలతో మాటామంతి కార్యక్ర మంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం నారాయణ పురం గ్రామ పంచాయతి ఇందిరమ్మ కాలనీలో 38వ రోజు మహిళల తో మాటామంతి కార్యక్రమం నిర్వహించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఇందిరమ్మ కాలనీ బ్రిడ్జి నిర్మాణం నారాయణ పురం ప్రజల కళ అంటున్నారని, గతంలో ఇదే ప్రాంతానికి ఎంపీగా ప్రస్తుత ఎమ్మెల్యే గా కొనసాగుతున్న నువ్వు ఇన్ని సంవత్సారాలు ఏమి చేసావని ప్రశ్నించారు.కేవలం ఎన్నికలముందే ప్రజల కష్టాలు వారి కలలు గుర్తుకు వస్తాయా ... కేవలం ప్రజలను మరొక్కసారి ఏమార్చి గెలవడానికి చూస్తున్నావే తప్ప నిజంగా అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి నీకు లేదన్నారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ ప్రజలు కూడా ఎమ్మెల్యే అనంత ఎన్నికల ముందు వచ్చి



హడావిడి చేస్తున్నాడని అంటున్నారని, స్థానిక ప్రజలకు మేము ఒకటే చెప్తున్నామని, ఈ వైకాపా ప్రభుత్వం అధికారం కోల్పోతుంది జగన్ జైలులో వెళ్తాడు ఈ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఔతాడు, ఈ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టేది త్వరలో ఏర్పాటు కాబోయే జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే అని కనుక ప్రజలంతా జనసేన టీడీపీలకు ఓటు వేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కస్తూరిబా పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమం

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాలలో సోమవారం ఇంటర్ విద్యార్థులు ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ నాగ సత్య మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.













# అనంతలో షర్మిల ఎన్నికల నగారా!!

## నగరంలో రెపరెపలాడిన కాంగ్రెస్ జెండాలు





# డాక్టర్ మండవ హర్షితకు జాతీయ స్థాయి గోల్డ్ మెడల్

**- అనంత మెడికల్ కళాశాల పీజీకి గోల్డ్ మెడల్**

**- అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల అనంత పురంలోని సామాజిక వైద్యశాస్త్ర విభాగం లో ఫైనల్ ఇయర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యను అభ్యసిస్తున్న డాక్టర్ మండల హర్షితకు జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం మా ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం కు గర్వకారణమని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 18 నెలల వ్యవధి ఎప్లయిడ్ ఎపిడమియోలజి కోర్సులో ప్రథమ స్థానం సంపాదించినందుకు గాను జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంస్థ డైరెక్టర్ హెల్త్ జనరల్ అజిత్ గోయల్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని, ప్రశంస పత్రాన్ని ఢిల్లీలోని జాతీయ ఆరోగ్య విద్యాలయం లో జరిగిన స్నాతకోత్సవ సభలో అందించారు. తిరిగి అనంతపురం వైద్య కళాశాలకు చేరుకున్న డాక్టర్ మండవ హర్షితను సామాజిక వైద్యశాస్త్ర విభాగ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ తెలుగు మధుసూదన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్,అదే విభాగంలో పనిచేస్తున్న ఇతర అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సమక్షంలో ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు అభినందించారు. ఇతర పీజీ విద్యార్థులు కూడా డాక్టర్ హర్షితన స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

# మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ



డి హిరేహాల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొడిసిలపల్లి గ్రామము నందు గ్రామ సర్పంచ్ రాళ్ల రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో సోమవారం జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికి మంచినీరు అందించుటకు పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాల్లో రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నిర్వహకులకు సూచించారు. జల జీవన్ మిషన్ పథకం క్రింద ప్రతి ఇంటి ఇంటింటికి త్రాగునీటి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ బండి వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ నారాయణ, విద్య కమిటి ఛైర్మన్ వన్నురస్వామి,రామకృష్ణ రెడ్డి, అశోక్,శారద, బండి భీమరెడ్డి, తమ్మినేనీ భిమరెడ్డి, కురుబ అంజనేయ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎర్రిస్వామి, మంజునాథ్, రమేష్, గుడ్డం రామిరెడ్డి, టైలర్ మల్లికార్జున, రాజుల రామిరెడ్డి, ఈశ్వర రెడ్డి, ఆర్ రామంజిని, మార్తల సురేష్, జ్ఞానమూర్తి ఆచార్య, శివ నడపన్న, జంభన్న, కురుబ రమేష్, బసవరాజు, కె.దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పునర్విభజన చట్టం సాధన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

కనేకల్లు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన చట్టం హామీల సాధనకై రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభకు అనంతపురంకు కనేకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సభకు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఏపీ పీసీసీ చైర్మన్ షర్మిల వస్తున్నట్లు తెలిపారు. కనేకల్ మండలం నుంచి కాంగ్రెస్ విభజన సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు టౌన్ కన్వీనర్ మహబూబ్బాషా, వైహమీద్, నిజాముద్దీన్, ఖలీల్ సాబు, దాదా పీర్, ఫక్రుద్దీన్‌జి, మన్సూర్‌జి, ఇసాక్, హుస్సేన్సాజి, గౌస్‌జి, మురళీకృష్ణజి, జాకీర్‌జి, రాజ్ తదితరులు బయలుదేరారు.



# మడకశిర అసెంబ్లీ కోటలో టిడిపి జెండా ఎగరవేద్దాం

**- సమన్వయంతో కలిసి పని చేసుకు పోదామంటు స్వపక్ష ప్రత్యర్థులకు పిలుపిచ్చిన టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్**



**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగర వేయడానికి అందరూ సమన్వయంతో సమిష్టిగా ముందుకు వెళ్లాలని టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం అమరాపురం లో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేద్దామని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లి పార్టీ పరంగా విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం మడకశిర నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ యందు అన్నదమ్ముల మధ్య వచ్చే విభేదాలు ఉన్నట్లని ప్రతి కార్యకర్త, నాయకుడు, ఇంటికి వెళ్లి వారిని సంప్రదించి తనకు మద్దతు తెలిపే విధంగా కోరుతానని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ,మరియు నారా లోకేష్ ,అచ్చం నాయుడులు తన కుమారుడు అనిల్ కుమార్ కు టికెట్ కేటాయించారని ఇది తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు కార్యకర్తలకు నాయకులకు అండగా ఉన్నానని ముందు కూడా మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మడకశిర లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడానికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి ఉగ్ర నరసింహ, జిల్లా వక్కలిగ సాధికారిక అధ్యక్షుడు బి ఎల్ ఆర్ వీరజ్జ గారిక్యాతరాయప్ప ,రాష్ట్ర కుంచి టిగ ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వియం పాండురంగప్ప, మాజీఎంపీపీలు అశ్వత్తామప్ప, ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, వీరజ్జనపల్లిజయరామరెడ్డి , గుడిబండ హెచ్ పి గ్యాస్ డీలర్ , పార్టీ సీనియర్ నాయకులు జిబి సుధాకర్, తిమ్మే గౌడు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధే లక్ష్యం : పరిపూర్ణానంద స్వామి



హిందూపురం మేజర్ న్యూస్:- పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న హిందూపురం పట్టణానికి ఎంతోచరిత్ర ఉందని అయితే అన్నింటిలో వెనుకబడి ఉందని దీన్నిఎలాగైనా అభివృద్ధి దిశగా తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని కాకినాడ శ్రీ పీఠం పరిపూర్ణా నంద స్వామి పేర్కొన్నారు .ఈ సందర్భంగా శ్రీ పరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో మార్చి3న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా వాటికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ పార్లమెంట్ కేంద్రంగాఉన్న హిందూపురం పేరు ఎంతో గొప్పదని అలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అడుగులు వేస్తున్నానన్నారు, పార్లమెంట్ పరిధిలో ఉన్న పెనుకొండ మడకశిర కదిరి రాప్తాడు ధర్మవరం పుట్టపర్తి నియోజకవర్గాలు ఉన్నాయని వీటికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని అయితే అభివృద్ధిలో చాలా వెనుక పడ్డాయని ఇలాంటి ప్రాంతాలును అభివృద్ధి చేయాలన్నదే తమ సంకల్పం అన్నారు, వ్యవసాయ కూలీలు రైతులు వ్యాపారస్తులు, నిరుద్యోగస్తులు, ప్రధానంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి వారికి ఏమి చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో రాబోయే ఎన్నికల్లో బిజెపి ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు, బిజెపి ఎంపీగా గెలిచిన తర్వాత హిందూపురం ప్రాంత సమస్యలను కేంద్రంలో ఉన్న అగ్ర నేతలు ప్రధాని నరేంద్ర మోడీ ఇతర నాయకుల దృష్టికి తీసుకెళ్లి హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు, మార్చి 3న నిర్వహించే మెగా జాబు మేళ నిరుద్యోగస్తులు సద్విని చేసుకోవాలని కోరారు, మంచి మంచి పేరుగాంచిన కంపెనీలతో మాట్లాడడం జరిగిందని తద్వారా జాబ్ మేళా ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని

# సమస్యలను పరిష్కరించాలి - సిపిఎం నాయకులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో అన్ని వార్డులను పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేసి సూపర్డెంట్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానంగా ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య నిపుణుల నియమించాలి, ఆసుపత్రి స్టాఫ్ మరియు టెక్నీషియన్స్ సంఖ్య పెంచాలి, పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. నిరుపయోగం గా ఉన్న బెడ్స్ ను ఉపయోగించాలి, త్రాగడానికి రక్షిత మంచినీరు అందించాలి, కొత్త బిల్డింగ్లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన డాక్టర్లు లేక పేద మధ్యతరగతి ప్రజలు లక్షల రూపాయలు అప్పులు చేసి ఈరోజు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నారు. కావున ఆసుపత్రిలో అన్నిరోగాలకు సంబంధించిన శాస్త్ర చికిత్స వైద్యులను అందుబాటులో ఉండేలా చూడాలి, స్టాఫ్ నర్స్ లు , టెక్నీషియన్ సంఖ్య పెంచాలి, ఎవరో దాతలు ఇచ్చిన బెడ్స్ ను కూడా ఉపయోగించుకోకుండా నిరుపయోగంగా స్టోరూమ్ లో పెట్టారు. వెంటనే అన్ని వార్డులలో కొత్త బెడ్స్ ను వెయ్యాలి, అలాగే ఆసుపత్రి విస్తీర్ణం పెరిగింది బెడ్స్ సంఖ్య కూడా పెరిగాయి. ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాలనుండి వందల సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తుంటారు. ఈ కారణంగా పారిశుద్ధ కార్మికుల సంఖ్యను కూడా పెంచాలి, రక్షిత మంచినీటిని అందుబాటులో ఉంచాలి, ఆస్పత్రిలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల ఆపరేషన్లు ఈ ఆస్పత్రిలో చేయాలని లేనిపక్షంలో ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, సాకే నాగరాజు, జగ్గిలి రమేష్ కమిటీ సభ్యులు సునీల్, రాము నాయక్, సురేంద్ర, అబ్దుల్లా, మస్తాన్, ఖాదర్ బాషా, మల్లికార్జున, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం జగన్
# కుప్పం పర్యటన దృశ్యమాలిక












## పట్టణంలో అభివృద్ధి పనులకు

# ప్రత్యేక చొరవ

### భూమి పూజ నిర్వహించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన యువ నేత వై. ప్రణయ్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని, అందులో భాగంగానే ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి కృషితో పట్టణముతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తున్నారని ఆయన తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి తెలిపారు. సోమవారం వై. ప్రణయ్ రెడ్డి పంచాయితీ పరిధిలోని ఒకటవ వార్డులో సిమెంటు రోడ్డుకు భూమి పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. పంచాయతీ నుంచి మంజూరైన రూ. 4లక్షల ఎఫ్ఎఫ్సి నిధులతో ఒకటో వార్డులో సూపీ శర్మాస్ వలి జెండా కట్ట వద్ద నుంచి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వరకు సిమెంటు రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతక మునుపు స్థానిక నేతలు పూలమాలలతో యువ నేత ప్రణయ్ రెడ్డికి స్వాగతం పలికారు. స్థానిక మైనార్టీ నేతలతో కలిసి యువనేత సూపీ శర్మాస్ వలి జండా కట్ట వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, జెడ్పిటిసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, సచివాలయ కన్వీనర్ నిర్మల నాయక్, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, వార్డు సభ్యులు శర్మాస్, ఏసీ ఎర్రి స్వామి, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, కార్పొరేషన్ డైరెక్టర్ కౌడికి గోవిందు, కప్పట్రాళ్ల బషీర్, అయ్యర్ దాదు, ఆటో శీన, జోగి భీమన్న, గురికాల ఓబులేసు, ఎర్రి స్వామి పాల్గొన్నారు.

## గాయపడిన కూలీలను

# ప్రభుత్వం ఆదుకోవాలి – సిపిఎం డిమాండ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణ శివారులో బొలెరో వాహనం బోల్తా పడడంతో 26 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయని, బాధితులకు ప్రభుత్వం నుంచి సాయం ప్రకటించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్య దర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవా రం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడా రు. బొలెరో వాహనం బోల్తా పడడంతో 26 మందికి పైగా మహిళ కూలీలు తీవ్రంగా గాయపడటం బాధాకరమన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం స్థానికం గా ఉపాధి పనులు కల్పించకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో ఉపాధి పనులు కల్పించి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టకపోవడంతో వ్యవసాయ కూలీలు 50 కి. మీ కు పైగా కూలీ పనుల కోసం వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తరచూ ప్రమాదాలు చోటు చేసుకోవడంతో కూలీలు సైతం మృత్యువాత పడిన పరిస్థితి లేకపోలేద న్నారు. దీంతో బాధిత కుటుంబా లు బతుకు బారమై ఆర్థికంగా చితికి పోతున్నా యని తెలిపారు. ప్రస్తుతం తీవ్రంగా గాయపడిన బాధిత కూలీలకు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ లక్ష సాయం అందించే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి గ్రామాల్లో స్థానికంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి , రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, సీనప్ప, కుమ్మరి వెంకటేశులు పాల్గొన్నారు.